https://prajapratibha.com
RNI : APTEL 2013/54721

# ప్రజా ప్రతిభ

ప్రతి అక్షరం ప్రజా పక్షం
తెలుగు దినపత్రిక



**తదుపరి ఆర్మీచీఫ్‌గా జనరల్ ధీరజ్ సేథ్**

కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ

02 లో..

సంపుటి: 13 | సంచిక: 277 | prajapratibha.2013@gmail.com | ఎడిటర్ : దానూరి శ్రీనివాస్ | 9441500341 | వెల: రూ.5.00 | పేజీలు: 10

ఆంధ్రప్రదేశ్ | Published from Andhra pradesh & Telangana | సోమవారం, జూన్ 15, 2026





# సింగపూర్‌లో సీఎం చంద్రబాబుకు ప్రవాసాంధ్రుల అపూర్వ స్వాగతం

- రెండు రోజుల అధికారిక పర్యటన కోసం సింగపూర్ చేరుకున్న ముఖ్యమంత్రి
- కుటుంబాలతో కలిసి విమానాశ్రయానికి భారీగా తరలివచ్చిన తెలుగు ఎన్ఆర్ఐలు
- ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించి, సెల్ఫీలు దిగిన చంద్రబాబు

**సింగపూర్, జూన్ 14 (ప్రజా ప్రతిభ):** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రెండు రోజుల అధికారిక పర్యటన నిమిత్తం సింగపూర్ చేరుకున్నారు. జూన్ 15, 16 తేదీల్లో ఇక్కడ జరిగే పలు కీలక దౌత్య, వ్యాపార సమావేశాల్లో పాల్గొనేందుకు వచ్చిన ముఖ్యమంత్రికి.. స్థానిక తెలుగు ప్రజలు, ప్రవాస భారతీయులు (ఎన్ఆర్ఐలు) విమానాశ్రయంలో అపూర్వ రీతిలో ఘన స్వాగతం పలికారు. చంద్రబాబు వస్తున్నారనే సమాచారంతో పెద్ద సంఖ్యలో తరలివచ్చిన ప్రవాసాంధ్రులు, "సీఎం చంద్రబాబు నాయుడు అమరహే" అంటూ నినాదాలు చేస్తూ విమానాశ్రయ ప్రాంగణంలో సందడి చేశారు.

**కుటుంబాలతో తరలివచ్చిన అభిమానులు.. ఆప్యాయంగా పలకరించిన సీఎం**

ముఖ్యమంత్రి పట్ల తమకున్న అభిమానాన్ని చాటుకునేందుకు ఎన్ఆర్ఐలు తమ చిన్న పిల్లలు, కుటుంబ సభ్యులతో కలిసి విమానాశ్రయానికి తరలివచ్చారు. ప్రవాసుల ఆప్యాయతకు ముగ్ధుడైన సీఎం చంద్రబాబు.. భద్రతా వలయాన్ని దాటి వారి వద్దకు వెళ్లారు. అక్కడకు వచ్చిన ప్రతి ఒక్కరినీ పేరుపేరునా ఆప్యాయంగా పలకరిస్తూ, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. మహిళలు, చిన్న పిల్లలతో కలిసి ఎంతో ఓపికగా గ్రూప్ ఫొటోలు, సెల్ఫీలు దిగుతూ వారిలో ఉత్సాహం నింపారు.

మిగతా 2లో..

## పెట్టుబడులే లక్ష్యంగా

- సింగపూర్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు
- నేడు ఆ దేశ ప్రధాని లారెన్స్ వాంగ్‌తో భేటీ
- దిగ్గజ వ్యాపార సంస్థలతోనూ సమావేశాలు
- రేపు వరల్డ్ సిటీస్ సమ్మిట్, సీఐఐ రోడ్‌షోకు హాజరు
- ఏపీలోని అవకాశాలు, ప్రభుత్వ విధానాలు, ప్రోత్సాహకాల గురించి వివరించనున్న సీఎం

**అమరావతి, జూన్ 14 (ప్రజా ప్రతిభ):** రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేలా వాణిజ్య, పారిశ్రామిక సంస్థలను ఒప్పించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదివారం సింగపూర్ పర్యటనకు వెళ్లారు. దిగ్గజ వ్యాపార సంస్థల ప్రతినిధులతో ఆయన

మిగతా 2లో..




## డిస్మిస్ అంటే ఉద్యోగిని రోడ్డున పడేయడమే

- తీవ్రమైన అక్రమాలకు పాల్పడితేనే ఉద్యోగం నుంచి తొలగించాలి: సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ,జూన్ 14 (ప్రజా ప్రతిభ):** ఒక ఉద్యోగి తీవ్రమైన తప్పులు చేసినప్పుడు, అక్రమాలకు పాల్పడినప్పుడు మాత్రమే ఉద్యోగం నుంచి తొలగించడం సబబని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. డిస్మిస్ చేయడం అనేది ఒక ఉద్యోగి జీవితాన్ని రోడ్డున పడేసే అత్యంత కఠినమైన శిక్ష అని పేర్కొంది. తప్పు తీవ్రతతో పాటు సదరు ఉద్యోగి సుదీర్ఘ సర్వీసు, వయసు, సంస్థకు ఎలాంటి నష్టం వాటిల్లిందనే అంశాలను బేరీజు వేసుకున్నాకే నిర్ణయం తీసుకోవాలని సూచించింది.

మిగతా 2లో..





## ఇథనాల్‌కు రైట్ రైట్..!

- ఈ-100 రూల్స్‌కు కేంద్రం ఆమోదం..
- తగ్గనున్న చమురు దిగుమతుల భారం

**న్యూఢిల్లీ,జూన్ 14 (ప్రజా ప్రతిభ):** ఇంధన, ఆటోమొబైల్ రంగాల్లో ఒక చరిత్రాత్మక మార్పు దిశగా కీలక ముందడుగు పడింది. ఇథనాల్‌తో నడిచే వాహనాల తయారీకి మార్గం సుగమం చేస్తూ..వంద శాతం ఇథనాల్ (ఈ100) నిబంధనలకు కేంద్రం ఆమోదం తెలిపింది. విదేశాల నుంచి భారీగా దిగుమతి చేసుకుంటున్న ముడి చమురుపై ఆధారపడటాన్ని తగ్గించి, స్వదేశీ, పర్యావరణ అనుకూల ఇంధనాలను ప్రోత్సహించేందుకు ఈ నిర్ణయం తీసుకుంది. కేంద్ర రోడ్డు రవాణా శాఖ

మిగతా 2లో..



## మా ఫేస్‌బుక్ పేజీని బ్లాక్ చేశారు..

- ప్రతిపక్షాల గొంతు నొక్కడమే
- కూటమి ప్రభుత్వంపై వైఎస్ జగన్ ఆగ్రహం
- ప్రభుత్వ వైఫల్యాలు, అవినీతిని ప్రశ్నిస్తున్నందుకే కక్షపూరిత చర్యలు
- భావప్రకటనా స్వేచ్ఛ, ప్రజాస్వామ్య విలువలపై దాడి జరుగుతోంది
- పేజీని పునరుద్ధరించాలని డిమాండ్..
- అక్రమాలపై న్యాయపోరాటం చేస్తామని స్పష్టీకరణ


**అమరావతి (రాజకీయ ప్రతినిధి), జూన్ 14 (ప్రజా ప్రతిభ):** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రతిపక్షాల గొంతు నొక్కేలా అప్రజాస్వామిక చర్యలకు పాల్పడుతోందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్

మిగతా 2లో..

## చిన్నారి జ్ఞానేశ్వరి కోసం రంగంలోకి 'ఎన్డీఆర్ఎఫ్'

**పెంపుడు కుక్క మృతితో వీడని మిస్టరీ!**

- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశాలతో ముమ్మరమైన గాలింపు చర్యలు
- 400 మంది సిబ్బంది, అత్యాధునిక డ్రోన్లతో అటవీ ప్రాంతంలో జల్లెడ
- పాప ఆచూకీ చెబితే లక్ష రూపాయల భారీ రివార్డు: కాకినాడ ఎస్పీ



**తుని (క్రైం డెస్క్), జూన్ 14 (ప్రజా ప్రతిభ):** కాకినాడ జిల్లా తుని మండలం సిహెచ్ అగ్రహారంలో అదృశ్యమైన రెండేళ్ల చిన్నారి సుంకర జ్ఞానేశ్వరి ఆచూకీ కోసం సాగుతున్న గాలింపు చర్యలు అత్యంత ఉత్కంఠభరిత ఘట్టానికి చేరుకున్నాయి.

మిగతా 2లో..

## ఏపీకి వర్ష సూచన.. పలు జిల్లాలకు హెచ్చరిక

- దక్షిణ కోస్తాంధ్ర నుంచి తమిళనాడు వరకు విస్తరించిన అల్పపీడనం
- ఏపీలోని పలు జిల్లాలకు వర్ష సూచన జారీ
- కొన్ని జిల్లాల్లో ఉరుములతో కూడిన మోస్తరు వర్షాలు
- మరికొన్ని చోట్ల తేలికపాటి జల్లులు పడే అవకాశం
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారుల సూచన



**అమరావతి, జూన్ 14 (ప్రజా ప్రతిభ):** దక్షిణ కోస్తాంధ్ర నుంచి తమిళనాడు వరకు అల్పపీడనం విస్తరించిందని, దీని ప్రభావంతో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. సోమవారం పలు ప్రాంతాల్లో వర్షాలు పడతాయని ఆయన వెల్లడించారు.

మన్యం, అల్లూరి, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, పల్నాడు, ప్రకాశం, మార్కాపురం, నెల్లూరు, నంద్యాల,


మిగతా 2లో..



## పల్నాడు జిల్లా కృష్ణా నదిలో పడవ బోల్తా

**◆ నలుగురు మృతి, ఆరుగురు సురక్షితం**

- పడవ ప్రమాదంపై సీఎం చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి
- మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా
- సింగపూర్ నుంచే అధికారులతో ముఖ్యమంత్రి ఫోన్ సమీక్ష
- ఘటనపై ఉన్నత స్థాయి విచారణకు ఆదేశం..
- పునరావృతం కాకుండా చర్యలు



**అమరావతి, జూన్ 14 (ప్రజా ప్రతిభ):** పల్నాడు జిల్లా కోనూరు సమీపంలో కృష్ణా నదిలో పడవ బోల్తా పడి నలుగురు ప్రాణాలు కోల్పోయిన దుర్ఘటనపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రస్తుతం సింగపూర్ అధికారిక పర్యటనలో ఉన్న సీఎం, ఈ ప్రమాదం గురించి తెలిసిన వెంటనే తీవ్రంగా స్పందించారు. అక్కడి నుంచే జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులతో ఫోన్‌లో

మిగతా 2లో..

## ఎన్సీపీఐలో టీఎంసీని విలీనం చేస్తాం

- లోక్‌సభ స్పీకర్‌కు టీఎంసీ అసమ్మతి ఎంపీల లేఖ
- ఓం బిర్లాను కలిసిన 20 మంది రెబల్ ఎంపీలు



**కోల్‌కతా, జూన్ 13:** నేషనలిస్ట్ సిటిజన్ పార్టీ ఆఫ్ ఇండియాలో టీఎంసీని విలీనం చేస్తామని అసమ్మతి ఎంపీలు తెలిపారు. ఢిల్లీలో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాతో 20 మంది టీఎంసీ రెబల్ ఎంపీలు

మిగతా 2లో..

## అమరావతి పనులు ఆగలేదు..

**జోరుగా సాగుతున్నాయి: మంత్రి నారా లోకేశ్**

- చిన్న వర్షానికే పనులు ఆగిపోయాయనడం 'విష ప్రచారం'
- నిర్మాణాల పురోగతిపై 'ఎక్స్' వేదికగా వీడియో విడుదల
- ఐకానిక్ టవర్లు, అసెంబ్లీ, సచివాలయ పనులు శరవేగంగా సాగుతున్నాయని స్పష్టీకరణ

**అమరావతి, జూన్ 14 (ప్రజా ప్రతిభ):** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో నిర్మాణ పనులు శరవేగంగా, ఎక్కడా విరామం లేకుండా కొనసాగుతున్నాయని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. అమరావతి ప్రాజెక్టు పనులు ఆగిపోయాయని, చిన్న వర్షానికే మునిగిపోతోందంటూ కొందరు పనిగట్టుకుని చేస్తున్న

మిగతా 2లో..



# చిన్నారి జ్ఞానేశ్వరి కోసం రంగంలోకి 'ఎన్డీఆర్ఎఫ్'

**మొదటిపేజీ తరువాయి..**

రోజులు గడుస్తున్నా పాప జాడ లభించకపోవడంతో, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు జాతీయ విపత్తు స్పందన దళం బృందాలు రంగంలోకి దిగాయి. ఇప్పటికే క్షేత్రస్థాయిలో ఎస్డీఆర్ఎఫ్, పోలీస్, అటవీ, రెవెన్యూ, అగ్నిమాపక శాఖలకు చెందిన సుమారు 400 మంది సిబ్బంది దట్టమైన అటవీ, కొండ ప్రాంతాలను జల్లెడ పడుతున్నారు. మరోవైపు ఈ కేసులో కీలకమైన పెంపుడు కుక్క శనివారం అనూహ్యంగా మృతి చెందడంతో ఈ అదృశ్యం కేసు మరింత జఠిలమైన మిస్టరీగా మారింది.

### తల్లిదండ్రుల సమన్వయ లోపం.. కొండపైకి చేరిన చిన్నారి

జూన్ 6న స్థానిక పామాయిల్ తోటలో పనిచేసే కూలీలైన గణేశ్, భవానీ దంపతుల చిన్నారి జ్ఞానేశ్వరి తల్లిదండ్రుల మధ్య ఉన్న సమన్వయ లోపం కారణంగా తోటలోనే తప్పిపోయింది. ఆ రోజు సాయంత్రం ఒక గ్రామస్థుడు పాపను, ఆమె పెంపుడు కుక్కను సమీపంలోని కొండ ప్రాంతంలో చూశాడు. ఒంటరిగా ఉన్న పాపను కాపాడి తీసుకురావడానికి సదరు గ్రామస్థుడు ప్రయత్నించగా, విశ్వాసానికి మారుపేరైన ఆ పెంపుడు కుక్క గట్టిగా అరుస్తూ అడ్డుకోవడంతో ఆయన వెనుదిరిగాడు. ఆ తర్వాత నుంచి పాప జాడ లభించకుండా పోయింది.

### జీపీఎస్ ట్రాకర్ పెట్టినా దక్కని ఫలితం.. కుక్క మృతితో కలకలం!

ఈ కేసులో పాపతో పాటు ఉన్న పెంపుడు కుక్క ప్రవర్తన దర్యాప్తు అధికారులను తీవ్ర విస్మయానికి గురిచేసింది. జూన్ 9న ఒంటరిగా ఇంటికి తిరిగి వచ్చిన ఆ కుక్క ఆధారంగా పాప ఆచూకీ కనుగొనాలని పోలీసులు భావించారు. జూన్ 12న ఆ కుక్కకు అత్యాధునిక జీపీఎస్ ట్రాకర్ అమర్చి అడవిలోకి పంపారు. అయితే, ఆ కుక్క తీవ్రమైన ఆందోళనతో ప్రవర్తిస్తూ, ఎలాంటి ఆహారం తీసుకోకుండా దాదాపు 80 గంటల పాటు, 8 కిలోమీటర్ల మేర అడవిలో తిరిగి శనివారం ఇంటికి వచ్చి ప్రాణాలు విడిచింది. నమ్మిన యజమాని కూతురిని అడవిలో విడిచిపెట్టి వచ్చిన బాధతోనే అది మరణించిందా? లేక మరేదైనా కారణం ఉందా? అని తేల్చడానికి అధికారులు శవపరీక్ష నిమిత్తం ల్యాబ్‌కు పంపారు.

### హై అలర్ట్.. ప్రభుత్వం నిరంతర పర్యవేక్షణ

చిన్నారి అదృశ్యం ఘటనపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, హోం మంత్రి వంగలపూడి అనిత తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ ఎప్పటికప్పుడు జిల్లా అధికారులతో సమీక్షిస్తున్నారు. చిన్నారి ఆచూకీ తెలిపిన వారికి జిల్లా యంత్రాంగం రూ.1,00,000 (లక్ష రూపాయల) నగదు బహుమతిని ప్రకటించింది. అత్యాధునిక డ్రోన్లు, రాత్రి వేళల్లో పనిచేసే థర్మల్ కెమెరాలు, 38 కీలక ప్రాంతాల్లోని సీసీటీవీ ఫుటేజీలను నిశితంగా విశ్లేషిస్తూ గాలింపును తీవ్రం చేశామని కాకినాడ జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ వెల్లడించారు. టెక్నాలజీతో పాటు డాగ్ స్క్వాడ్స్ సాయంతో అంగుళం అంగుళం వెతుకుతున్నామని, త్వరలోనే చిన్నారిని క్షేమంగా కాపాడుతామని అధికారులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# అమరావతి పనులు ఆగలేదు..

**మొదటిపేజీ తరువాయి..**

విష ప్రచారాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనుల పురోగతిని, నిర్మాణ దృశ్యాలను చూపిస్తూ ఆయన తన అధికారిక 'ఎక్స్' (ట్విట్టర్) ఖాతాలో ఒక ప్రత్యేక వీడియోను విడుదల చేశారు.

### నిర్మాణాల జోరు.. దుష్ప్రచారానికి బ్రేక్!

రాజధాని నిర్మాణాలపై సాగుతున్న ప్రచారానికి చెక్ పెడుతూ మంత్రి లోకేశ్ ట్విట్టర్ వేదికగా గట్టి కౌంటర్ ఇచ్చారు. "అమరావతిలో పనులు ఏమాత్రం ఆగడం లేదు. వర్షం కురిస్తే మునిగిపోయిందంటూ కొందరు పనిగట్టుకుని అసత్యాలు ప్రచారం చేస్తున్నారు.

కానీ, వాస్తవానికి అక్కడ నిర్మాణాలు జోరుగా కొనసాగు తున్నాయి. రాజధానిలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ఐకానిక్ టవర్లు, అసెంబ్లీ, హైకోర్టు, ప్రధాన రహదారులు, రిజర్వాయర్ల పనులు నిరంతరాయంగా వేగంగా జరుగుతున్నాయి" అని లోకేశ్ పేర్కొన్నారు.

### ప్రజాప్రతినిధులు, అధికారుల వసతి గృహాలు సిద్ధం

ప్రధాన పరిపాలనా భవనాలతో పాటు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారుల వసతి గృహాల పనులు కూడా తుది దశకు చేరుకుంటున్నాయని మంత్రి వివరించారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల కోసం నిర్మిస్తున్న నివాస టవర్లు, మంత్రుల బంగ్లాల నిర్మాణాలు చురుగ్గా సాగుతున్నాయని చెప్పారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనులను వీడియో రూపంలో ప్రజల ముందు ఉంచిన లోకేశ్.. "ఇకనైనా అమరావతిపై జరుగుతున్న విష ప్రచారాన్ని ఆపండి" అని హితవు పలికారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమరావతి నిర్మాణ పనులను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని ముందుకు నడిపిస్తున్న తరుణంలో.. మంత్రి లోకేశ్ విడుదల చేసిన ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. రాజధానిపై వస్తున్న పుకార్లకు ఈ వీడియోతో గట్టి సమాధానం లభించిందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# ఎన్సీపీఐలో టీఎంసీని విలీనం చేస్తాం

**మొదటిపేజీ తరువాయి..**

సమావేశమయ్యారు. తమ వద్ద మూడింట రెండొంతుల మెజార్టీ ఉందని, ఎన్సీపీఐ (ఈసీ దగ్గర రిజిస్టరైనా గుర్తింపు పొందని పార్టీ)లో తమ పార్టీని విలీనం చేస్తామంటూ ఆయనకు లేఖను అందజేశారు. ఓం బిర్లాను కలిసిన వారిలో యూసుఫ్ పఠాన్, సయానీ ఘోష్, సుదీప్ బందోపాధ్యాయ తదితరులున్నారు. స్పీకర్‌తో సమావేశానంతరం తిరుగుబాటుకు నేతృత్వం వహిస్తున్న కాకోలీ ఘోష్ మీడియాతో మాట్లాడారు. ఎన్డీయేకు మద్దతిస్తామని, ప్రధాని మోదీ నేతృత్వంలో కలిసి పనిచేస్తామని చెప్పారు. మరోవైపు అసమ్మతి ఎంపీలను టీఎంసీ ప్రత్యేక వర్గంగా చూడరాదంటూ ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, టీఎంసీ పార్లమెంటరీ పార్టీ నేత అభిషేక్ బెనర్జీ స్పీకర్ ఓం బిర్లాకు లేఖ రాశారు.

# సింగపూర్‌లో సీఎం చంద్రబాబుకు ప్రవాసాంధ్రుల అపూర్వ స్వాగతం

**మొదటిపేజీ తరువాయి..**

తనకు లభించిన ఘన స్వాగతంపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. ప్రవాసాంధ్రులు చూపిన అచంచలమైన ప్రేమకు ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. "సింగపూర్‌లో నాకు, నా అధికారిక బృందానికి ఘన స్వాగతం పలికిన తెలుగు సోదరసోదరీమణులందరికీ కృతజ్ఞతలు. మీరు మీ కుటుంబాలతో కలిసి వచ్చి చూపిన ఆప్యాయత నాకెంతో ఆనందాన్నిచ్చింది. మీ అందరితో ముఖాముఖి మాట్లాడటం చాలా సంతోషాన్ని కలిగించింది. ఆంధ్రప్రదేశ్ నవనిర్మాణంలో ప్రవాసులైన మీలో ప్రతి ఒక్కరి మద్దతు, సహకారం ఎప్పటికీ మరువలేనిది" అని చంద్రబాబు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

రెండు రోజుల పాటు సింగపూర్‌లో బిజీబిజీగా గడపనున్న ముఖ్యమంత్రి.. పలువురు అంతర్జాతీయ పారిశ్రామికవేత్తలు, ప్రభుత్వ ఉన్నతాధికారులతో భేటీ కానున్నారు. నవ్యాంధ్ర ప్రదేశ్, ముఖ్యంగా రాజధాని అమరావతి అభివృద్ధికి పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ఈ పర్యటన సాగనుందని అధికారిక వర్గాలు వెల్లడించాయి.

# ఫ్రాన్స్‌లో మోదీ పర్యటన..

## మేక్రాన్‌తో కలిసి చారిత్రక 'విల్లా కెర్లియోస్' సందర్శన

**- 'భారత్ ఇన్నోవేట్స్' కార్యక్రమాన్ని సంయుక్తంగా ప్రారంభించిన ఇరు దేశాల నేతలు**

**- ప్రపంచంలోనే మూడో అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థగా భారత్: ప్రధాని మోదీ**

**- భారత ప్రధానిగా 12 ఏళ్లు పూర్తి చేసుకున్నందుకు మోదీకి మేక్రాన్ అభినందనలు**

**నీస్ (ఫ్రాన్స్), జూన్ 14 (ప్రజా ప్రతిభ):** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఫ్రాన్స్ పర్యటన అత్యంత ఆత్మీయ వాతావరణంలో, వ్యూహాత్మక అడుగులతో సాగుతోంది. పర్యటనలో భాగంగా ఆదివారం ప్రధాని మోదీ, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ కలిసి ఫ్రాన్స్‌లోని నీస్ నగరంలో ఉన్న చారిత్రక కట్టడం 'విల్లా కెర్లియోస్'ను సందర్శించారు. మధ్యధరా సముద్ర తీరాన కొలువై ఉన్న ఈ అసాధారణ హౌస్ మ్యూజియంలో ఇద్దరు ప్రపంచ నేతలు కాసేపు ఆత్మీయ సంభాషణలో మునిగిపోయారు. ఫ్రెంచ్ రివేరా



తీరంలోని బ్యూలీ-సర్-మెర్ ప్రాంతంలో, క్రీస్తుపూర్వం 2వ శతాబ్దపు ప్రాచీన గ్రీకు సంస్కృతి నమూనాతో నిర్మించిన ఈ చారిత్రక భవన విశేషాలను ఇరు నేతలు ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు.

### సంస్కరణల వేగం తగ్గదు.. ప్రపంచ ఆవిష్కర్తలకు మోదీ పిలుపు!

ఈ సందర్శనకు అంతకుముందు, నీస్ నగరంలో ఏర్పాటు చేసిన 'భారత్ ఇన్నోవేట్స్' కార్యక్రమాన్ని మోదీ, మేక్రాన్ సంయుక్తంగా ప్రారంభించారు. ఈ అంతర్జాతీయ వేదికపై ప్రధాని మోదీ ప్రసంగిస్తూ.. భారతదేశంలో ఆర్థిక, సాంకేతిక సంస్కరణల వేగం అస్సలు తగ్గబోదని స్పష్టం చేశారు. "గత 11-12 ఏళ్లలో భారత్ ఒక బలమైన ఆవిష్కరణల వ్యవస్థను నిర్మించుకుంది. ఫలితంగానే నేడు ప్రపంచంలోనే మూడో అతిపెద్ద స్టార్టప్ హబ్‌గా భారత్ అవతరించింది. గ్లోబల్ సవాళ్లకు సరికొత్త సాంకేతిక పరిష్కారాలను కనుగొనేందుకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆవిష్కర్తలు భారత్‌తో కలిసి నడవాలి" అని ప్రధాని పిలుపునిచ్చారు.

### మోదీకి ఫ్రెంచ్ అధ్యక్షుడు మేక్రాన్ ఘన శ్లాఘన

ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమానికి భారత ప్రధాని మోదీ హాజరుకావడం ఫ్రాన్స్ దేశానికి దక్కిన గొప్ప గౌరవంగా భావిస్తున్నట్లు అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ పేర్కొన్నారు.



భారత అగ్రనేతగా విజయవంతంగా 12 ఏళ్లు పూర్తి చేసుకున్నందుకు (గుజరాత్ సీఎం కాలం మినహాయించి కేంద్రంలో సుదీర్ఘ ప్రస్థానం) మోదీని మేక్రాన్ ప్రత్యేకంగా అభినందించారు. భారత్-ఫ్రాన్స్ దేశాల మధ్య ద్వైపాక్షిక మరియు వ్యూహాత్మక సంబంధాలను సరికొత్త శిఖరాలకు తీసుకెళ్లడంలో ప్రధాని మోదీ పోషించిన పాత్ర అసమానమైనదని ఆయన కొనియాడారు.

### ముగిసిన పెట్టుబడిదారుల భేటీ.. నేడు ద్వైపాక్షిక చర్చలు

ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్ అధికారిక ఆహ్వానం మేరకు శనివారం ఫ్రాన్స్ చేరుకున్న ప్రధాని మోదీకి అక్కడ ఘనస్వాగతం లభించింది. ఈ పర్యటనలో భాగంగా మోదీ ఇప్పటికే పలువురు అంతర్జాతీయ ఇన్వెస్టర్లు, గ్లోబల్ వెంచర్ క్యాపిటల్ అధిపతులతో ప్రత్యేకంగా సమావేశమై భారతదేశంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరించారు. ఇవాళ ఇరు దేశాల అధినేతలు రక్షణ, సాంకేతికత, వాణిజ్యం మరియు గ్లోబల్ పాలిటిక్స్‌కు సంబంధించిన పలు కీలక ద్వైపాక్షిక అంశాలపై ముఖాముఖి చర్చలు జరపనున్నారు. ఇరు దేశాల బంధంలో ఈ పర్యటన మరో మైలురాయిగా నిలవనుందని దౌత్య వర్గాలు భావిస్తున్నాయి.

# డిస్మిస్ అంటే ఉద్యోగిని రోడ్డున పడేయడమే

**మొదటిపేజీ తరువాయి..**

విచారణ పెండింగ్‌లో ఉన్న కాలంలో విధించే సస్పెన్షన్‌ను.. డిస్మిసల్‌తో పాటు అదనపు శిక్షగా మార్చడం ఎంతమాత్రం సరికాదని సుప్రీంకోర్టు తేల్చిచెప్పింది. 11 ఏళ్ల సుదీర్ఘ న్యాయపోరాటం తర్వాత మహారాష్ట్ర విద్యుత్తు పంపిణీ సంస్థకు చెందిన ఒక మహిళా ఉద్యోగికి ఊరటనిస్తూ కోర్టు ఈ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. మహారాష్ట్ర విద్యుత్తు పంపిణీ సంస్థ(ఎంఎ?సఈడీసీఎల్)లో 1985లో సురేఖ ఉద్యోగంలో చేరారు. బదిలీల వ్యవహారంలో ఆ సంస్థపై ఆమె న్యాయ పోరాటం చేసి గెలిచారు. దీనికి కక్ష సాధింపుగా సంస్థ ఆమెపై అంతర్గత విచారణ జరిపి, 2006లో సస్పెండ్ చేసింది. 2017లో ఆమెను ఉద్యోగం నుంచి తొలగించింది. పైగా, 11 ఏళ్ల సస్పెన్షన్ కాలాన్ని కూడా శిక్షగా మారుస్తూ ఆమెకు రావాల్సిన ఆర్థిక ప్రయోజనాలను నిలిపివేసింది. దీనిపై సురేఖ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఆ పిటిషన్‌పై సుదీర్ఘ విచారణ అనంతరం ధర్మాసనం కీలక తీర్పునిచ్చింది. అవినీతికి, అధికారుల మాట వినకపోవడానికి మధ్య ఎంతో వ్యత్యాసం ఉందని న్యాయస్థానం గుర్తు చేసింది. బాధితురాలిపై వచ్చిన ఆరోపణలు కేవలం క్రమశిక్షణా రాహిత్యానికి సంబంధించినవేనని.. అవినీతి, లంచగొండితనం, నిధుల దుర్వినియోగం లాంటి తీవ్రమైన నేరాలు కావని కోర్టు అభిప్రాయపడింది. అందువల్ల ఉద్యోగం నుంచి తీసేయడం ఘోరమైన శిక్ష అవుతుందని పేర్కొంది. అలాగే, దాదాపు 11 ఏళ్ల పాటు ఉన్న సస్పెన్షన్ కాలాన్ని అదనపు శిక్షగా పరిగణించడాన్ని తప్పుబట్టింది. సర్వీస్ రూల్స్ అనుమతిస్తే తప్ప, ఒకే తప్పునకు రెండు వేర్వేరు శిక్షలను కలిపి ఇవ్వడానికి వీల్లేదంది. ఈ సస్పెన్షన్ కాలాన్ని మొదటి 6నెలలు, ఆ తర్వాత మిగిలిన 10.4 ఏళ్లుగా విభజించి.. ఆమెకు అందాల్సిన ఆర్థిక ప్రయోజనాలను చెల్లించాలని ధర్మాసనం ఆదేశించింది.

# ఇథనాల్‌కు రైట్ రైట్..!

**మొదటిపేజీ తరువాయి..**

మంత్రి గడ్కరీ ఈ100 నిబంధనలకు పచ్చజెండా ఊపడంతో.. ఇప్పుడు దేశమంతా 'ఇథనాల్'పై చర్చ నడుస్తోంది. మారుతి సుజుకి, టొయోటా, ఎంజీ, హ్యుందాయ్ వంటి అనేక సంస్థలు ఈ100 ఇంధనంతో నడిచే వాహనాలు తయారు చేసేందుకు సిద్ధమవుతున్నాయి. ఈ నేపథ్యంలో అసలు ఈ100 ఇంధనం అంటే ఏమిటి..? పెట్రోల్ స్థానాన్ని ఇది ఎలా భర్తీ చేయగలదు..? దీనివల్ల లాభాలేమిటి..? నష్టాలేమిటి..? భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లు ఏమిటి..? ఆ వివరాలు తెలుసుకుందాం.

### ఈ100 అంటే ఏమిటి..?

ఈ100 అనేది దాదాపు 100శాతం ఇథనాల్‌తో కూడిన ఇంధనం. దీనిలో సాంప్రదాయ పెట్రోల్ ఉండదు. చెరకు, మొక్కజొన్న, పాడైన ఆహార ధాన్యాలు, వ్యవసాయ వ్యర్థాల నుంచి తయారుచేసే పునరుత్పాదక ఇంధనం ఇది. భారత్‌లో ఇప్పటికే ఈ20 పెట్రోల్‌ను వాహనదారులు వినియోగిస్తున్నారు. అంటే దీనిలో 20శాతం ఇథనాల్, 80శాతం పెట్రోల్ ఉంటుంది. ఈ ప్రయాణంలో మరింత ముందుకు సాగాలని భావిస్తున్న భారత్.. 100 శాతం ఇథనాల్‌తో కూడిన ఈ100 ఇంధన ప్రమాణాలకు అనుమతి ఇచ్చింది.

### భారత్ ఎందుకు ప్రోత్సహిస్తోంది..?

ప్రస్తుతం భారత్ తన ముడిచమురు అవసరాల కోసం దిగుమతులపై ఆధారపడుతోంది. అయితే ప్రపంచ చమురు ధరల్లో హెచ్చుతగ్గుల వల్ల ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఈ నేపథ్యంలో దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించే లక్ష్యంతో ఈ100ను ప్రోత్సహించాలని నిర్ణయించింది. ఈ100 ఇంధనాన్ని విస్తృతంగా వినియోగిస్తే.. స్థానికంగా ఉత్పత్తి అయ్యే ఇథనాల్ దేశంలో ఇంధన భద్రతను పెంచుతుంది. దీనివల్ల దిగుమతి వ్యయం తగ్గుతుంది. ఇథనాల్ వాడకం పెరిగితే చెరకు, మొక్కజొన్న వంటి పంటలకు డిమాండ్ ఏర్పడి రైతులకు కూడా మేలు జరుగుతుంది. ఇథనాల్‌తో కర్బన ఉద్గారాలు గణనీయంగా తగ్గి గాలి కాలుష్యం తగ్గుతుంది.


# వివేకా కేసులో మరో కీలక మలుపు..

## తదుపరి దర్యాప్తు కోరుతూ సునీతారెడ్డి పిటిషన్

**కడప, (ప్రజా ప్రతిభ):** మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసుకు సంబంధించిన విచారణలో భాగంగా సీబీఐ కోర్టులో కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఈ కేసులో తదుపరి దర్యాప్తు చేపట్టాలని కోరుతూ వివేకా కుమార్తె వైఎస్ సునీతా రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిగింది. మరోవైపు సునీత తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ, గతంలో సీబీఐ దర్యాప్తు సమగ్రంగా జరగలేదని తెలిపారు. ఇటీవల సీబీఐ దాఖలు చేసిన ఛార్జ్‌షీట్‌ను పరిగణనలోకి తీసుకోవద్దని కోర్టును కోరారు. కేసులో ఇంకా కొన్ని కీలక అంశాలపై సమగ్ర విచారణ అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు.

ఇటీవల సీబీఐ, కిరణ్ యాదవ్, చైతన్య రెడ్డిని విచారించిన విషయం తెలిసిందే. వివేకా హత్య కేసులో వారి ప్రమేయానికి ఎలాంటి ఆధారాలు ఏమీలేవని అదనపు ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. ఈ విషయం న్యాయస్థానంలో ఈరోజు ప్రస్తావనకు వచ్చింది. ఈ అంశంపైనే ఇరుపక్షాల మధ్య వాదనలు జరిగాయి. వాదనలు విన్న సీబీఐ కోర్టు ఈ కేసు తదుపరి విచారణను జూన్ 16వ తేదీకి వాయిదా వేసింది. ఆ రోజు తదుపరి దర్యాప్తు అవసరమా..? కాదా..? అనే అంశంపై మరిన్ని వాదనలు వినిపించే అవకాశం ఉంది.

ఈ సందర్భంగా నిందితుల తరఫు న్యాయవాదులు కూడా



సీబీఐ కోర్టులో కౌంటర్ దాఖలు చేశారు.

ఇప్పటికే ఈ కేసులో సీబీఐ దర్యాప్తు పూర్తయిందని, అందువల్ల మరింత దర్యాప్తు అవసరం లేదని వారు వాదించారు. ఈ కేసుకు సంబంధించిన అన్ని ముఖ్యమైన అంశాలను సీబీఐ పరిశీలించి నివేదిక సమర్పించిందని నిందితుల తరఫు న్యాయవాదులు పేర్కొన్నారు.

# మా ఫేస్‌బుక్ పేజీని బ్లాక్ చేశారు..

**మొదటిపేజీ తరువాయి..**

రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తమ పార్టీ అధికారిక ఫేస్‌బుక్ పేజీని భారతదేశంలో కనిపించకుండా బ్లాక్ చేశారని, ఇది చంద్రబాబు ప్రభుత్వ కక్షసాధింపు చర్యలకు నిదర్శనమని ఆయన ఆరోపిం చారు. ప్రభుత్వం చేస్తున్న తప్పులను, అవినీతిని సాక్ష్యాలతో సహా సోషల్ మీడియా వేదికగా నిలదీస్తున్నందుకే తట్టుకోలేక ఇటువంటి కుట్రలకు తెరలేపారని ఒక ప్రకటనలో మండిపడ్డారు.

### వరుసగా సోషల్ మీడియా అకౌంట్లపై దాడులు..

గత కొంతకాలంగా తమ పార్టీ సోషల్ మీడియా ఖాతాలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తున్నారని జగన్ ఆరోపించారు. "ఈ ఏడాది ప్రారంభంలోనే మా పార్టీ అధికారిక ఇన్‌స్టాగ్రామ్ ఖాతాను తొలగించారు. ఇప్పుడు ఏకంగా ఫేస్‌బుక్ పేజీని కూడా భారతదేశంలో బ్లాక్ చేయించారు.

ఇది కేవలం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీపై జరిగిన దాడి కాదు.. రాజ్యాంగం కల్పించిన భావప్రకటనా స్వేచ్ఛపై, ప్రజాస్వామ్య విలువలపై జరిగిన ఘోరమైన దాడి" అని జగన్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఒక ప్రధాన ప్రతిపక్ష పార్టీ అధికారిక సామాజిక మాధ్యమ ఖాతాలను ఈ రకంగా నిలిపివేయడం దేశ ప్రజాస్వామ్య స్ఫూర్తికే అత్యంత ప్రమాదకరమని హెచ్చరించారు.

### నిజాలు బయటపెడుతున్నందుకే ఈ కక్ష..

కూటమి ప్రభుత్వ హయాంలో జరుగుతున్న అక్రమాలను నిరంతరం ఎండగడుతున్నందుకే తమపై ఈ సెన్సార్‌షిప్ విధిస్తున్నారని వైఎస్ జగన్ పేర్కొన్నారు. అమరావతి రాజధాని ఖర్చుల వెనుక ఉన్న మర్మం, డీఎస్సీ ప్రక్రియలో జరుగుతున్న అవకతవకలు, టీటీడీ నెయ్యి టెండర్లలో తలెత్తిన అనుమానాలు వంటి అనేక అంశాలపై తాము ఆధారాలతో సహా పోస్టులు పెడుతుండటంతోనే ప్రభుత్వం భయపడిపోయిందని విమర్శించారు.

"బెదిరింపులు, అక్రమ సెన్సార్‌షిప్‌లతో వైసీపీ గొంతును అణచి వేయలేరు. ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయడంలో మేము ఎట్టిపరిస్థితుల్లోనూ వెనక్కి తగ్గేదే లేదు. ప్రభుత్వ ఈ అప్రజాస్వామిక చర్యలపై న్యాయపరంగా, రాజ్యాంగబద్ధంగా గట్టిగా పోరాడతాం."

ప్రజాస్వామ్య స్ఫూర్తిని, ప్రతిపక్షాల హక్కులను గౌరవించి.. తమ పార్టీ అధికారిక ఫేస్‌బుక్ పేజీని తక్షణమే పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవాలని జగన్ డిమాండ్ చేశారు. సాంకేతిక కారణాలతో పేజీ నిలిచిపోయిందా లేదా ప్రభుత్వ ఒత్తిళ్ల వల్లే బ్లాక్ అయిందా అనే దానిపై నెట్టింట ఇప్పుడు పెద్ద ఎత్తున చర్చ నడుస్తోంది.

# పల్నాడు జిల్లా కృష్ణా నదిలో పడవ బోల్తా

**మొదటిపేజీ తరువాయి..**

మాట్లాడి పరిస్థితిని సమీక్షించారు. మరణించిన వారి కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇస్తూ, తక్షణ సహాయంగా రూ.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా (పరిహారం) ప్రకటిస్తున్నట్లు వెల్లడించారు.

### సింగపూర్ నుంచే సీఎం ఆదేశాలు.. రంగంలోకి ఉన్నతాధికారులు

ప్రమాద తీవ్రతను దృష్ట్యా సీఎం చంద్రబాబు తక్షణమే ఉన్నత స్థాయి విచారణకు ఆదేశించారు. రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్ శాఖల అధికారులతో కూడిన ఉమ్మడి బృందంతో ఈ ఘోరకలిపై పూర్తి స్థాయి దర్యాప్తు జరిపించాలని స్పష్టం చేశారు. బాధితులకు అందుతున్న సహాయక చర్యలను, తదుపరి కార్యక్రమాలను నిరంతరం పర్యవేక్షించే బాధ్యతను విపత్తు నిర్వహణ సంస్థ డైరెక్టర్ ప్రఖర్ జైన్, సమాచార శాఖ డైరెక్టర్ విశ్వనాథ్‌తో పాటు జిల్లా కలెక్టర్‌కు సీఎం చంద్రబాబు అప్పగించారు.

### ఆరుగురు సురక్షితం.. నిబంధనల ఉల్లంఘనలపై కఠిన చర్యలు

ప్రమాదం జరిగిన సమయంలో పడవలో ప్రయాణిస్తున్న మిగతా ఆరుగురు సురక్షితంగా బయటపడ్డారని అధికారులు ముఖ్యమంత్రికి నివేదించారు. ప్రమాదానికి గల కారణాలను క్షుణ్ణంగా అన్వేషించాలని, ఫిట్‌నెస్ లేని పడవలను నడపడం లేదా సామర్థ్యానికి మించి ప్రయాణికులను ఎక్కించడం లాంటి ఉల్లంఘనలు ఉంటే కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. భవిష్యత్తులో నదీ గర్భాల్లో ఇలాంటి ప్రాణనష్టం కలిగించే ఘటనలు పునరావృతం కాకుండా జల రవాణాపై గట్టి నిఘా ఉంచాలని అధికారులను చంద్రబాబు స్పష్టం చేశారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని సీఎం ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

# పెట్టుబడులే లక్ష్యంగా

**మొదటిపేజీ తరువాయి..**

వరుస సమావేశాలు కానున్నారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలు, పెట్టుబడులు పెట్టేందుకు ప్రతిపాదనలు వచ్చిన వెంటనే ఆమోదించడం, పరిశ్రమలు స్థాపించేవరకు అందిస్తున్న సహకారం గురించి సింగపూర్ ప్రభుత్వంతో పాటు వాణిజ్య, పారిశ్రామిక సంస్థల యాజమాన్యాలకు ముఖ్యమంత్రి వివరించనున్నారు. సోమవారం సింగపూర్ ప్రధాని లారెన్స్ వాంగ్‌తోనూ, పారిశ్రామికవేత్తలతోనూ సమావేశమవుతారు.

మంగళవారం వరల్డ్ సిటీస్ సమ్మిట్‌లోనూ, సీఐఐ నిర్వహించే రోడ్‌షోలోనూ పాల్గొంటారు. వరల్డ్ సిటీస్ సమ్మిట్‌లో వాణిజ్య, పారిశ్రామిక దిగ్గజ సంస్థలతో 'వన్ టు వన్' సమావేశాలు నిర్వహించనున్నారు. సీఐఐ నిర్వహించే రోడ్‌షోలోనూ ప్రత్యేకంగా సమావేశమవుతారు.

రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అవకాశాలు, సహజ వనరులు, ఎలక్ట్రానిక్ రంగ పరిశ్రమలకు ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యం, ప్రోత్సాహకం వంటి అంశాల గురించి సింగపూర్ పారిశ్రామిక, వాణిజ్య దిగ్గజ సంస్థలకు సీఎం వివరించనున్నారు. ప్రధానంగా బ్లాక్ చెయిన్ ఆర్థిక సంస్థలకు రాష్ట్రం గమ్యస్థానమని తెలియజేయనున్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా గడచిన రెండేళ్లలో రాష్ట్రానికి వచ్చిన పారిశ్రామిక, వాణిజ్య పెట్టుబడుల గురించి అక్కడి సంస్థలకు సీఎం వివరించనున్నారు.

# ఏపీకి వర్ష సూచన.. పలు జిల్లాలకు హెచ్చరిక

**మొదటిపేజీ తరువాయి..**

తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడా ఉరుములతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు.

అదేవిధంగా శ్రీకాకుళం, పోలవరం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, గుంటూరు, బాపట్ల, చిత్తూరు జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో ఉరుములతో కూడిన తేలికపాటి జల్లులు పడే అవకాశం ఉందని వివరించారు. వర్షాలు, పిడుగులతో కూడిన ఉరుముల సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. చెట్ల కింద, భారీ హోర్డింగుల సమీపంలో నిలబడటం సురక్షితం కాదని హెచ్చరించారు.

# ఆరోగ్యం.. అరచేతిలో 'అశ్రద్ధ'!

(ప్రజా ప్రతిభ – ఆరోగ్య విభాగం)

నేటి ఆధునిక కాలంలో మనిషి అన్ని రంగాల్లోనూ ముందంజ వేస్తున్నాడు. సాంకేతికత పెరిగింది, సౌకర్యాలు పెరిగాయి, సంపాదన కూడా పెరిగింది. కానీ, వీటన్నింటి మధ్య మనిషి కోల్పోతున్నది ఒక్కటే.. అదే ' ఆరోగ్యం'. అంతా బాగుంది అనుకునే సమయానికే ఏదో ఒక ఆరోగ్య సమస్య ముంచుకొస్తోంది. 'ఆరోగ్యమే మహాభాగ్యం' అని చిన్నప్పుడు చదువుకున్న సూక్తిని.. పెద్దయ్యాక కేవలం గోడల మీద నినాదాలకే పరిమితం చేస్తున్నాం. అరచేతిలోకి ప్రపంచమంతా వచ్చేసిన కాలంలో, అదే అరచేతిలో ఆరోగ్యాన్ని పట్టుకోలేక అశ్రద్ధ చేస్తున్నాం.

ప్లేటు మారే.. రోగాలు చేరే!

ఒకప్పుడు అరవై ఏళ్లకు వచ్చే గుండె జబ్బులు, మధుమేహం (షుగర్), బీపీ వంటి దీర్ఘకాలిక సమస్యలు నేడు ముప్పై ఏళ్లకే పలకరిస్తున్నాయి. దీనికి ప్రధాన కారణం మన వంటగది, ప్లేటు రూపురేఖలు మారిపోవడమే. సహజసిద్ధమైన, సాంప్రదాయ ఆహారానికి దూరమై, ప్రిజర్వేటివ్స్ మరియు కృత్రిమ రసాయనాలు దట్టించిన జంక్ ఫుడ్‌కు నేటి తరం బానిసవుతోంది. నాలుక రుచి కోసం తినే ప్రతి ముక్కా.. లోపల కాలేయానికి, గుండెకు భారాన్ని పెంచుతోంది.




'కదల్లేని' కొలువులు.. 'కరిగిపోని' కొవ్వులు..

మరోవైపు, శారీరక శ్రమ అనేది నేటి జీవనశైలిలో శూన్యమైపోయింది. కంప్యూటర్ల ముందు, ఆఫీసు కుర్చీల్లో గంటల తరబడి కదలకుండా కూర్చుని చేసే ఉద్యోగాలు శరీరానికి తుప్పు పట్టిస్తున్నాయి. శారీరక కదలికలు లేకపోవడంతో కండరాలు బలహీనపడి, ఊబకాయం ఒక పెద్ద మహమ్మారిలా మారుతోంది. నడక మరచి, వాహనాలపైనే పూర్తిగా ఆధారపడటం వల్ల గుండె నాలాల్లో కొవ్వు పేరుకుపోయే ప్రమాదం నానాటికీ పెరుగుతోంది.

నిశ్శబ్ద శత్రువు.. మానసిక ఒత్తిడి!

ఆధునిక మానవుడిని లోలోపలే నలిపేస్తున్న అతిపెద్ద సమస్య 'స్ట్రెస్' (మానసిక ఒత్తిడి). కెరీర్ పోటీ, ఆర్థిక ఇబ్బందులు, యాంత్రికమైన సంబంధాల మధ్య మనిషి నిరంతరం ఒక అదృశ్య యుద్ధం చేస్తున్నాడు. ఈ ఒత్తిడి వల్ల శరీరంలో కార్టిసోల్ వంటి హార్మోన్ల సమతుల్యత దెబ్బతిని, నిద్రలేమికి దారితీస్తోంది. రాత్రిళ్లు తగినంత నిద్ర లేకపోవడం వల్ల మెదడు చురుకుదనం తగ్గడమే కాకుండా, శరీర రోగనిరోధక శక్తి క్రమంగా క్షీణిస్తూ వస్తోంది.

ఆసుపత్రుల వేట.. ముందస్తు జాగ్రత్తల కోట!

సమయం లేదనే వంకతో చాలామంది తమ శరీరం ఇచ్చే చిన్న చిన్న హెచ్చరికలను (సిగ్నల్స్) నిర్లక్ష్యం చేస్తుంటారు. చిన్న తలనొప్పి, గ్యాస్ సమస్య, ఆయాసం వంటివాటిని పెయిన్ కిల్లర్లతో తాత్కాలికంగా అణచివేస్తుంటారు. వ్యాధి ముదిరిన తర్వాత ఆసుపత్రుల చుట్టూ తిరుగుతూ, సంపాదనంతా ధారపోయడం కంటే.. 'వ్యాధి రాకముందే నివారించడం' అనే సూత్రాన్ని పాటించడం వివేకం. 35 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరూ ఏడాదికి ఒక్కసారైనా బేసిక్ హెల్త్ ప్రొఫైల్ పరీక్షలు చేయించుకోవడం రక్షణ కవచంలా పనిచేస్తుంది.

సంజీవని లాంటి సూత్రాలు.. మీ ఆయుష్షు మీ చేతుల్లో..

ఆరోగ్యంగా ఉండటం అంటే జిమ్‌లకు వెళ్లి గంటల తరబడి కసరత్తులు చేయడం లేదా ఖరీదైన డైట్ ప్లాన్స్ పాటించడం మాత్రమే కాదు. మన రోజువారీ అలవాట్లలో కొన్ని చిన్న మార్పులు చేసుకుంటే చాలు:

- నడకతోనే నవజీవనం: రోజుకు కనీసం 30 నుంచి 45 నిమిషాల పాటు వేగంగా నడవడం (బ్రిస్క్ వాకింగ్) అలవాటు చేసుకోవాలి. ఇది గుండెను పటిష్టంగా ఉంచుతుంది.
- ప్రకృతి సిద్ధమైన ఆహారం: పీచు పదార్థాలు ఎక్కువగా ఉండే కూరగాయలు, ఆకుకూరలు, తృణధాన్యాలు, తాజా పండ్లను ఆహారంలో భాగం చేసుకోవాలి. ప్రాసెస్ చేసిన మైదా, చక్కెరలకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిది.
- నీరే జీవనాధారం: రోజుకు కనీసం 3–4 లీటర్ల నీరు తాగడం వల్ల శరీరంలోని వ్యర్థాలు బయటకు పోతాయి.
- డిజిటల్ డిటాక్స్: రాత్రి పడుకోవడానికి కనీసం గంట ముందే మొబైల్, టీవీ స్క్రీన్లకు దూరంగా ఉండాలి. ఇది ప్రశాంతమైన, గాఢమైన నిద్రకు తోడ్పడుతుంది.

"లక్షల సంపాదన వెనుక పరుగెత్తే ముందు.. లవంగమంత ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ముఖ్యం"

ముగింపు:

ఆరోగ్యం అనేది మార్కెట్లో కొనే వస్తువు కాదు.. అది మనం రోజువారీగా నిర్మించుకునే ఒక అలవాటు. సంపదను రేపటి కోసం దాచుకోవచ్చు, కానీ ఆరోగ్యాన్ని రేపటికి వాయిదా వేయలేం. ఈ రోజే, ఈ క్షణమే మన జీవనశైలిని మార్చుకుంటూ ఆరోగ్యకరమైన రేపటి వైపు అడుగులు వేద్దాం..

# మహిళలకు చట్టాలపై సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలి



ద్విచక్ర వాహనదారులకు అవగాహన

ఎస్ఐ సాధిక్

వరరామచంద్రపురం, జూన్ 14(ప్రజా ప్రతిభ ):

మహిళల హక్కులు, చట్టాలపై ఆదివారం వి ఆర్ పురం మండలం రాజుపేట కాలనీ జరిగిన కార్యక్రమంలో ఎస్ఐ సాధిక్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ సాధిక్ మాట్లాడుతూ మహిళలు ఏవిషయంలో అధైర్య పడొద్దని, తొందర పాటు నిర్ణయాలు తీసుకో వద్దని సూచించారు. గృహహింసకు వ్యతిరేకంగా పోరాడటం అనేది ఒక సామాజిక బాధ్యత మరియు మీ హక్కుల రక్షణ కోసం మీరు తీసుకునే కీలకమైన అడుగు. ఈ పోరాటంలో మీరు ఒంటరిగా లేరు, మీకు సహాయం చేయడానికి చట్టాలు, ప్రభుత్వ మరియు స్వచ్ఛంద సంస్థలు సిద్ధంగా ఉన్నాయి అని తెలిపారు .సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని తెలిపారు.సైబర్ నేరాలు బాగా పెరిగాయని, ఆన్‌లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. వాట్సప్‌లో వచ్చే లింక్‌లు ఓపెన్ చేయొద్దని అన్నారు. సైబర్ నేరాల్లో విద్యావంతులే అధికంగా మోసపోతుండడం బాధాకరమన్నారు. మల్టీలెవల్ మార్కెటింగ్, ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్, ఇతర ఆన్‌లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. ఏ పోలీస్ అధికారి నేరుగా వాట్సప్ వీడియోకాల్స్ చేయరని, డిజిటల్ అరెస్టులు అని ఎవరైనా కాల్స్ వస్తే సంబంధిత పోలీస్ స్టేషన్లో వెంటనే సమాచారం ఇవ్వాలి.అనంతరం ద్విచక్ర వాహనదారులకు అవగాహన కల్పించారు. స్పీడ్ డ్రైవింగ్, హెల్మెట్ ధరించక పోవడం, వాహనాలకు సంబంధించిన పత్రాలు లేకపోవడం వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ మద్యపానం సేవించకుండా రహదారి భద్రత నియమాలు పాటించి వాహనాల నడపాలని,ద్విచక్ర వాహనదారులు వాహనా లను నడిపేటప్పుడు తప్పనిసరిగా మోటార్ వెహికల్ నిబంధనను పాటించాలన్నారు. తల్లిదండ్రులు 14 సంవత్సరాల లోపు పిల్లలకు వాహనాలను ఇవ్వరాదని సూచించారు.అతివేగం ప్రమాదం, నిదానమే ప్రధానం, అన్నట్టుగా వాహనాలు నడపాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రేష్ డ్రైవింగ్ వద్దని, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. ఆటో డ్రైవర్లు వాహన నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, అతివేగం పనికిరాదని అన్నారు. గమ్యస్థానాలకు వేగంగా వెళ్లాలనే ఆలోచనతో వాహనాలు నడుపుతుండడం సరికాదన్నారు. ఆటోల్లో నిబంధనలకు విరుద్ధంగా అధిక మంది ప్రయాణికులను ఎక్కించొద్దని సూచించారు. యువత, ప్రజలు హెల్మెట్ రక్షణ గురించి తెలుసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, మహిళలు, ద్విచక్ర వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.



# పంచకర్ల రమేష్ బాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన జనసేన నాయకులు

పరవాడ జూన్ 14 (ప్రజా ప్రతిభ):

జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షుడు పెందుర్తి నియోజకవర్గం శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు జన్మదిన వేడుకలను బాణా సంచా కాల్చి,కేక్ కట్ చేస్తూ జనసేన పార్టీ నాయకుడు అర్జిల్లి అప్పలరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. అలాగే పలు సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. అచ్యుతాపురం మండలం, కొండకర్లలో ఉన్న ఇచ్చా ఫౌండేషన్ అనాధాశ్రమంలో ఉన్న పిల్లలకు మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేయడం జరిగింది . ముత్యాలమ్మ పాలెం ప్రభుత్వ పాఠశాలకు మొక్కలను పంపిణీ చేయడం. ముత్యాలమ్మ పాలెం గ్రామ పంచాయతీలో ఉన్నటువంటి ఆరు నిరుపేద కుటుంబ సభ్యులకు నెలకు సరిపడా బియ్యము, నిత్యవసర సరుకులను పంపిణీ చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ జనసైనికులు బొంది దుర్గారావు, సమ్మంగి అప్పారావు ,చింతకాయల ముత్యాలు , సూరాడ మహేష్, శివాజీ, సూరాడ అమ్మోరయ్య, సూరాడ అమర్ ,అర్జిల్లి శ్రీను, సమ్మంగి అఖిల్,సమ్మంగి మున్నా, సమ్మంగి రాజు, అర్జిల్లి అప్పలరాజు,బొంది అప్పలరాజు , కోదండరావ్ మరియు ప్రజలు పాల్గొన్నారు





# సంపాదకీయం

## జూన్ మధ్య కాలం.. ప్రకృతి మలుపు, ప్రగతి అడుగు




జూన్ నెల మధ్యకు చేరుకుందంటే కాలంలో ఒక స్పష్టమైన మార్పు కనిపిస్తుంది. ఎండల తీవ్రత తగ్గి, మబ్బుల ముసుగులు పడుతుంటాయి. ఈ జూన్ మధ్య కాలం ఒక సంధి కాలం అటు ఎండకాలం ముగింపుకు, ఇటు వర్షకాలం పూర్తిస్థాయి ఆరంభానికి మధ్య ఉన్న వారధి. ఈ వారం రోజులు అటు అన్నదాతకు, ఇటు విద్యార్థికి అత్యంత కీలకమైన సమయం.

వాతావరణం: సూర్యుడి మార్పు.. రుతువుల చేర్పు

ఖగోళ శాస్త్రం ప్రకారం జూన్ మధ్యలో సూర్యుడు వృషభ రాశి నుండి మిథున రాశిలోకి ప్రవేశిస్తాడు. దీనినే "మిథున సంక్రాంతి" అంటారు. భారతదేశంలోని కొన్ని ప్రాంతాల్లో దీనిని భూదేవి పునరుత్పత్తికి సిద్ధమయ్యే పవిత్రమైన రోజులుగా జరుపుకుంటారు. వాతావరణంలో తేమ పెరిగి, రుతుపవనాలు దేశవ్యాప్తంగా విస్తరించడానికి ఈ మధ్య కాలమే వేదిక అవుతుంది.

వ్యవసాయం: గర్భం దాల్చుతున్న భూమి.. అలర్ట్ అవుతున్న రైతు

జూన్ మొదటి వారంలో కురిసిన తొలిజల్లులతో భూమి చల్లబడి ఉంటుంది. జూన్ మధ్య నాటికి భూమి విత్తనాన్ని స్వీకరించడానికి పూర్తిగా సిద్ధమవుతుంది.

- ఈ సమయంలోనే రైతులు "తొలకరి దుక్కులు" పూర్తి చేసి, పదును చూసుకుని విత్తనాలు నాటడం మొదలుపెడతారు.
- ఈ వారం రోజుల్లో కురిసే వర్షాలే ఆ ఏడాది పంటల దిగుబడిని నిర్ణయిస్తాయి. అందుకే ఈ సమయం వ్యవసాయానికి అత్యంత కీలకమైన సమయం.

విద్యార్థులు: సెలవుల హ్యాంగోవర్ ముగిసి.. సిలబస్ లోకి..

జూన్ మొదటి వారంలో బడులు తెరిచినా, విద్యార్థులు ఇంకా సెలవుల మూడ్ లోనే ఉంటారు. కానీ జూన్ మధ్య నాటికి కొత్త క్లాసులు, కొత్త స్నేహితులకు విద్యార్థులు అలవాటు పడతారు. చదువుల బండి పూర్తి వేగం అందుకునేది ఈ జూన్ మధ్యలోనే. ఇప్పుడిప్పుడే కురుస్తున్న చల్లని వర్షాలు విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తూ, చదువుపై శ్రద్ధ పెట్టడానికి సహకరిస్తాయి.

మరో ఆకర్షణ: "అల్టిమేట్" పగలు.. ఖగోళ అద్భుతం

జూన్ మధ్య కాలానికి ఉన్న మరొక అద్భుతమైన ఆకర్షణ "సమ్మర్ సోల్‌స్టిస్". ప్రతి ఏటా జూన్ 20 లేదా 21 తారీఖుల్లో భూమి ఉత్తరార్ధగోళంలో సంవత్సరంలోనే అత్యంత పొడవైన పగలు, అత్యంత చిన్న రాత్రి ఏర్పడుతుంది. ప్రకృతి పరంగా ఇది ఒక మహా పరిణామం. సూర్యుడు మనకు గరిష్ఠ కాలం కాంతిని పంచే ఈ సమయం, ప్రకృతిలో ఒక సరికొత్త జీవశక్తిని నింపుతుంది. అటు రైతన్నకు పొలంలో ఎక్కువ సమయం పనిచేసుకోవడానికి, ఇటు విద్యార్థులకు సాయంత్రం వేళల్లో ఆటలాడుకోవడానికి, చదువుకోవడానికి ఈ సుదీర్ఘమైన పగటి కాలం ఎంతో అనుకూలిస్తుంది. సూర్యకాంతి సమృద్ధిగా లభించే ఈ రోజుల్లోనే "అంతర్జాతీయ యోగా దినోత్సవం" (జూన్ 21) రావడం కూడా ఒక విశేషం. ఇది విద్యార్థుల్లో, సమాజంలో శారీరక, మానసిక ఉల్లాసానికి ప్రతీకగా నిలుస్తుంది.

ముగింపు:

జూన్ నెల మధ్య కాలం అంటే కేవలం కేలండర్ లో ఒక తేదీ కాదు; అది "ఆశల సగం.. ఆచరణల సగం." ప్రకృతి తన వేడిని తగ్గించుకుని చల్లబడుతున్న వేళ, ఖగోళ మార్పులతో పగటి కాలాన్ని పెంచి మనకు మరింత సమయాన్ని ఇస్తున్న వేళ.. అటు రైతు తన శ్రమను, ఇటు విద్యార్థి తన మేధస్సును సాకారం చేసుకోవడానికి ఇదే సరైన సమయం. ప్రకృతిని ప్రేమిస్తూ, కాలం అందించిన ఈ అద్భుత అవకాశాలను వాడుకుంటూ ప్రగతి వైపు ముందడుగు వేద్దాం..

సంపాదకులు :

'ప్రజా ప్రతిభ' చీఫ్ ఎడిటర్ దానూరి శ్రీనివాసరావు

## ఉడుముల కోటిరెడ్డిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు

### ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్న నాయకులు..



మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , జూన్ 14, (ప్రజా ప్రతిభ ):

మార్కాపురం పట్టణంలోని వైఎస్సార్సీపీ నాయకుడు, ఎస్ఈసి కౌన్సిలింగ్ మెంబర్ ఉడుముల కోటిరెడ్డి అనారోగ్య కారణాలతో స్వగ్రామంలో విశ్రాంతి తీసుకుంటున్న నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇన్‌చార్జి అన్నా వెంకట రాంబాబు ఆయనను పరామర్శించారు. ఆయన నివాసానికి వెళ్లిన అన్నా రాంబాబు, కోటిరెడ్డి ఆరోగ్య పరిస్థితిని వివరంగా అడిగి తెలుసుకున్నారు. వైద్యుల సూచనల ప్రకారం పూర్తి విశ్రాంతి తీసుకోవాలని, చికిత్సలో ఎలాంటి నిర్లక్ష్యం చేయకూడదని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పార్టీ నాయకులు, ఆరోగ్య పరంగా జాగ్రత్తలు తీసుకోవడం అత్యంత అవసరమని పేర్కొన్నారు.అనారోగ్య సమయంలో సరైన వైద్య సేవలు పొందడం, సమయానికి చికిత్స తీసుకోవడం ముఖ్యమని తెలిపారు. మార్కాపురం నియోజకవర్గంలో నాయకులు, పరస్పరం తోడుగా ఉండాలని, సమస్యల సమయంలో ఒకరికొకరు అండగా నిలవాలని ఆయన సూచించారు. ప్రజా సేవలో ఉన్నవారు ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయరాదని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం పట్టణ అధ్యక్షుడు షేక్ సలీం, మాజీ ఏఎంసీ చైర్మన్ గొలమారి శ్రీనివాసరెడ్డి, మార్కాపురం వైస్ ప్రెసిడెంట్ శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం మహాదానం..

### యర్రగొండపాలెంలో ఘనంగా రక్తదాన శిబిరం.







యర్రగొండపాలెం ఆర్ సి ఇంచార్జ్/ డి ప్రసాద్ రెడ్డి, జూన్ 14,(ప్రజా ప్రతిభ).

ప్రపంచ రక్తదాన దినోత్సవాన్ని పురస్కరించుకుని యర్రగొండపాలెం ప్రభుత్వ ఆసుపత్రిలో ఆదివారం స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. సమాజంలో రక్తదానంపై అవగాహన పెంపొందించడం, అత్యవసర పరిస్థితుల్లో రక్త కొరతను నివారించడం లక్ష్యంగా నిర్వహించిన ఈ శిబిరానికి స్థానిక యువత, సామాజిక సేవకులు, స్వచ్ఛంద రక్తదాతలు విశేష స్పందన కనబరిచారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ రక్తదానం అనేది ప్రాణదానంతో సమానమని అన్నారు. ప్రమాదాలు, శస్త్రచికిత్సలు, ప్రసూతి అత్యవసర పరిస్థితులు, థలసేమియా వంటి వ్యాధులతో బాధపడుతున్న రోగులకు రక్తం అత్యంత అవసరమవుతుందని పేర్కొన్నారు. ఒక యూనిట్ రక్తం ద్వారా ముగ్గురు వ్యక్తులకు ప్రాణం పోసే అవకాశం ఉంటుందని, అందువల్ల ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ సంవత్సరానికి కనీసం రెండు సార్లు రక్తదానం చేయాలని సూచించారు.రక్తదాన శిబిరంలో పాల్గొన్న దాతలకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్య ప్రమాణాలను పరిశీలించిన అనంతరం రక్తాన్ని సేకరించారు. రక్తదానం చేసిన ప్రతి దాతకు ఫ్రూట్స్, జ్యూస్ అందజేసి వారి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. అనంతరం సమాజానికి ఆదర్శంగా నిలిచిన రక్తదాతలను శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు. వారి సేవలను కొనియాడుతూ భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో ముందుకు రావాలని కోరారు.ఈ సందర్భంగా ఆసుపత్రి సిబ్బంది రక్తదానం వల్ల కలిగే ప్రయోజనాలు, అపోహలు, జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. రక్తదానం చేయడం వల్ల శరీరానికి ఎటువంటి నష్టం ఉండదని, ఇది ఆరోగ్యపరంగా కూడా ప్రయోజనకరమని వివరించారు. యువతలో సామాజిక బాధ్యత పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.

## మానవత్వం చాటుకున్న

### మాజీ మంత్రివర్యులు డాక్టర్ ఆదిమూలపు సురేష్..

### రోడ్డు ప్రమాద బాధితులకు తక్షణ సహాయం..



మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , జూన్ 14, (ప్రజా ప్రతిభ ) :


మార్కాపురం జిల్లా, యర్రగొండపాలెం పట్టణ సమీపంలోని కొత్తపల్లి వద్ద జాతీయ రహదారి 565పై ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాద ఘటనలో పలువురు గాయపడిన విషయం తెలిసిందే. కారు, బొలెరో వాహనాలు ఎదురెదురుగా ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. డాక్టర్ ఆదిమూలపు సురేష్ ఘటన స్థలంలో సహాయక చర్యలను పర్యవేక్షించారు. గాయపడిన వారిని తక్షణమే అంబులెన్స్‌ల ద్వారా సమీప ప్రభుత్వ ఆసుపత్రికి తరలించేలా చర్యలు తీసుకున్నారు. క్షతగాత్రులకు త్వరితగతిన వైద్య సేవలు అందేలా వైద్య సిబ్బందితో సమన్వయం చేసి పరిస్థితిని సమీక్షించారు. సహాయక చర్యలు వేగంగా జరిగేలా స్థానిక అధికారులతో మాట్లాడి అవసరమైన సూచనలు చేశారు. ఈ ఘటనలో గాయపడిన వారి పరిస్థితిని తెలుసుకుని తగిన చికిత్స అందించాలని వైద్యులను కోరినట్లు సమాచారం. ప్రమాదంపై ఆందోళన వ్యక్తం చేస్తూ బాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పారు. ప్రమాద స్థలంలో సహాయక చర్యలను దగ్గరుండి పర్యవేక్షించడం ద్వారా ఆయన మానవత్వాన్ని చాటుకున్నారని స్థానికులు తెలిపారు. పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# పోరుమామిళ్లలో నిబంధనలకు విరుద్ధంగా మెడికల్ షాపులు

### అర్హతలేని చేతుల్లో మందుల పంపిణీపై తీవ్ర ఆందోళన..

మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , జూన్ 14, ( ప్రజా ప్రతిభ ):

పోరుమామిళ్ల మండలంలో కొన్ని మెడికల్ షాపులు నిబంధనలను పూర్తిగా పక్కన పెట్టి యథేచ్ఛగా నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. ప్రజల ఆరోగ్యంతో నేరుగా ముడిపడి ఉన్న ఔషధాల పంపిణీ వ్యవస్థలో పెద్ద ఎత్తున లోపాలు ఉన్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిబంధనల ప్రకారం ప్రతి మెడికల్ షాపులో అర్హత కలిగిన ఫార్మసిస్ట్ తప్పనిసరిగా ఉండాలి. వారి పర్యవేక్షణలోనే రోగులకు మందులు ఇవ్వాలి. కానీ మండలంలోని పలు షాపుల్లో ఈ నిబంధనలు పూర్తిగా ఉల్లంఘించబడుతున్నాయని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. డిగ్రీ, డిప్లొమా కలిగిన ఫార్మసిస్ట్‌ల సర్టిఫికెట్లు మాత్రమే అద్దెకు తీసుకుని, వాటిని షాపుల్లో బోర్డులపై ప్రదర్శిస్తూ, కౌంటర్లలో మాత్రం అర్హత లేని వ్యక్తులను నియమిస్తున్న పరిస్థితి వెలుగులోకి వస్తోంది. మందుల పేర్లు సరిగా చదవలేని వ్యక్తులు కూడా రోగులకు ఔషధాలు అందిస్తున్నారని, దీని వల్ల తప్పు మందులు ఇవ్వడం, మోతాదులో పొరపాట్లు జరగడం వంటి తీవ్రమైన ప్రమాదాలు ఏర్పడుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. ముఖ్యంగా యాంటీబయాటిక్స్, మధుమేహం, గుండె సంబంధిత వ్యాధుల మందుల విషయంలో ఈ నిర్లక్ష్యం ప్రాణాంతకంగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.కొన్ని షాపుల్లో బోర్డుపై ఒకరి పేరు ఉండగా, సేవలు అందిస్తున్నది పూర్తిగా వేరొకరని స్పష్టంగా కనిపిస్తున్న పరిస్థితి ఉందని చెబుతున్నారు. కేవలం లాభార్జన కోసం అర్హత లేని వారిని వినియోగిస్తూ ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్నారని తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి. ఇంత పెద్ద స్థాయిలో నిబంధనల ఉల్లంఘన జరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. తూతూమంత్ర తనిఖీలతోనే వ్యవహారం ముగుస్తోందని, ముందస్తు సమాచారం వెళ్లిపోవడంతో అసలు లోపాలు బయటపడటం లేదని అంటున్నారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన వ్యవస్థే నిర్లక్ష్యానికి గురవుతుండటంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, అద్దె సర్టిఫికెట్లపై నడుస్తున్న షాపులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు.





# సైబర్ స్టాకింగ్‌పై కీలక హెచ్చరిక

### ఫేక్ ఖాతాలపై తక్షణ చర్యలు తప్పనిసరి..

మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , జూన్ 14, ( ప్రజా ప్రతిభ ):

సోషల్ మీడియా వేదికల్లో సైబర్ స్టాకింగ్, నకిలీ ఖాతాల సమస్యలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో నిపుణులు కీలక హెచ్చరికలు జారీ చేస్తున్నారు. వ్యక్తుల ఫోటోలు, వ్యక్తిగత వివరాలను అనుమతి లేకుండా సేకరించి నకిలీ ఖాతాలు సృష్టించడం, వాటి ద్వారా మోసాలు చేయడం, వ్యక్తిగత గౌరవాన్ని దెబ్బతీయడం వంటి ఘటనలు తీవ్రంగా పెరుగుతున్నాయని వారు పేర్కొంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో భయపడకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నారు. నకిలీ ఖాతా కనిపించిన వెంటనే దాని లింకు, ప్రొఫైల్ వివరాలు, స్క్రీన్ షాట్లు తప్పనిసరిగా భద్రపరచుకోవాలని చెబుతున్నారు. అసలు ఖాతాలను తొలగించకుండా ఉండాలని, అవే ఆధారంగా దర్యాప్తు కొనసాగుతుందని స్పష్టం చేస్తున్నారు. సంబంధిత సోషల్ మీడియా వేదికల్లో ఉన్న ఫిర్యాదు ఆప్షన్ ద్వారా నకిలీ ఖాతాలను వెంటనే నివేదించాలని సూచిస్తున్నారు. ఇంపర్సనేషన్ అనే ఫిర్యాదు విధానాన్ని ఉపయోగించి ఖాతాను తక్షణమే బ్లాక్ చేయించవచ్చని వివరించారు. అదే సమయంలో ప్రభుత్వ సైబర్ నేరాల ఫిర్యాదు పోర్టల్ ద్వారా అధికారికంగా కేసు నమోదు చేయడం అత్యంత ముఖ్యమని చెబుతున్నారు.సైబర్ నేరాలపై చట్టపరమైన చర్యలు మరింత కఠినంగా అమలులో ఉన్నాయని న్యాయ నిపుణులు పేర్కొంటున్నారు.ఒకరి గుర్తింపును దొంగిలించి వాడటం, మారువేషంలో మోసం చేయడం, ఆన్‌లైన్‌లో వేధింపులకు పాల్పడటం వంటి నేరాలకు జైలు శిక్షతో పాటు భారీ జరిమానా విధించే అవకాశం ఉందని వివరిస్తున్నారు.వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగించడం కూడా తీవ్రమైన నేరంగా పరిగణించబడుతుందని చెబుతున్నారు.ఇటువంటి కేసుల్లో డిజిటల్ ఆధారాలు అత్యంత కీలకంగా మారుతున్నాయని నిపుణులు అంటున్నారు. ఐపీ అడ్రస్ వివరాలు, మొబైల్ గుర్తింపు సంఖ్య, లాగిన్ రికార్డులు, సేవా సంస్థల డేటా ఆధారంగా నిందితులను సులభంగా గుర్తించే అవకాశం ఉంటుందని పేర్కొంటున్నారు.సోషల్ మీడియా సంస్థలకు చట్టపరమైన నోటీసులు పంపడం ద్వారా నకిలీ కంటెంట్‌ను తక్షణమే తొలగించే అవకాశం ఉందని న్యాయ వర్గాలు సూచిస్తున్నాయి. సరైన ఆధారాలు సేకరించి పోలీసులకు అందిస్తే విచారణ వేగవంతమై నిందితులను పట్టుకోవడం సులభమవుతుందని స్పష్టం చేస్తున్నారు.ఇలాంటి కేసుల్లో నిర్లక్ష్యం చేయకుండా ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని, డిజిటల్ ప్రపంచంలో వ్యక్తిగత భద్రతే మొదటి ప్రాధాన్యం కావాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు.




# నియోజకవర్గంలో అభివృద్ధి పారదర్శక పాలనకు ప్రాధాన్యం

### ప్రజా సంక్షేమమే ప్రధాన లక్ష్యం,, అన్నా రాంబాబు..

మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , జూన్ 14, ( ప్రజా ప్రతిభ ):

మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి అన్నా వెంకట రాంబాబు మాట్లాడుతూ, నియోజకవర్గంలో ప్రజా పాలనకు స్పష్టమైన దిశ ఉండాలని పేర్కొన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రజలు స్వేచ్ఛగా, భరోసాగా జీవించే పరిస్థితులు కల్పించడమే ప్రధాన బాధ్యతగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు.ప్రజల సమస్యల పరిష్కారం వేగంగా జరగాలంటే పరిపాలన వ్యవస్థ సమర్థవంతంగా ఉండాలని ఆయన అన్నారు. అధికారులు ఎలాంటి ఒత్తిడులు లేకుండా, భయరహితంగా తమ విధులను నిర్వర్తించే వాతావరణం ఏర్పడాలని తెలిపారు. పాలనలో జాప్యం లేకుండా ప్రతి ఫైలు, ప్రతి నిర్ణయం ప్రజల ప్రయోజనాల కోణంలోనే ఉండాలని సూచించారు. నియోజకవర్గంలో అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధి జరగాలంటే ప్రణాళికాబద్ధమైన కార్యాచరణ అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. రహదారులు, తాగునీటి సదుపాయాలు, విద్య, వైద్య సేవలు వంటి మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి లేకుండా సమగ్ర అభివృద్ధి సాధ్యం కాదని ఆయన అన్నారు. అవినీతికి ఎటువంటి అవకాశం లేకుండా పారదర్శకమైన పాలన కొనసాగించాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. ప్రతి స్థాయిలో బాధ్యతాయుతమైన పాలన ఉండాలని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడం అత్యంత ముఖ్యమని తెలిపారు. నిర్ణయాలు ప్రజల మేలు కోసమే ఉండాలన్నదే తమ విధానమని ఆయన పేర్కొన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వం, పార్టీ యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని యువతను ఆర్థికంగా బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని తెలిపారు.ప్రజల సంక్షేమం, అభివృద్ధి, న్యాయం ఇవే పాలనకు నిజమైన ప్రమాణాలని ఆయన పునరుద్ఘాటించారు. ఈ లక్ష్యాలను సాధించినప్పుడే ప్రజలు ఇచ్చిన అధికారానికి సార్థకత వస్తుందని, ప్రజల గుండెల్లో స్థానం శాశ్వతంగా నిలుస్తుందని ఆయన వ్యాఖ్యానించారు.



# వై .పాలెం సమీప జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

### మహిళ మృతి, 15 మందికి గాయాలు, ముగ్గురి పరిస్థితి విషమం..

మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , జూన్ 14 , (ప్రజా ప్రతిభ ):


వై .పాలెం సమీపంలోని జాతీయ రహదారిపై ఆదివారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం తీవ్ర విషాదాన్ని నింపింది.కారు, బొలేరో వాహనం ఎదురెదురుగా ఢీకొనడంతో ఒక మహిళ మృతి చెందగా, మరో 15 మంది గాయపడిన ఘటన స్థానికంగా కలకలం రేపింది.ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వారిని వెంటనే స్థానికులు, పోలీసులు సహాయంతో సమీప ఆసుపత్రులకు తరలించారు. చికిత్స పొందుతూ ఒక మహిళ మృతి చెందినట్లు వైద్య వర్గాలు ధృవీకరించాయి.మృతురాలు మాచర్ల సమీపంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు.ప్రమాదంలో గాయపడిన వారిలో పలువురి పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు సమాచారం. వారిలో ముగ్గురి పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.బొలేరో వాహనంలో ప్రయాణిస్తున్న వారు ఖమ్మం జిల్లా కారేపల్లి ప్రాంతానికి చెందినవారిగా గుర్తించినట్లు తెలుస్తోంది. ప్రమాద తీవ్రత కారణంగా జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలు కొద్దిసేపు నిలిచిపోయాయి.సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదానికి గల కారణాలపై పూర్తిస్థాయి విచారణ కొనసాగుతున్నట్లు పోలీసులు తెలిపారు.



# శ్రీశైలం కాటేజ్ వివాదం..

బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి సంచలన స్థాయి పూర్తి వివరణ..
దేవుడి పేరుతో రాజకీయాలు చేస్తున్నారంటూ తీవ్ర ఆగ్రహం..
తనపై తప్పుడు ప్రచారం జరుగుతోందని ఘాటు ఆరోపణలు..
కాటేజ్ పూర్తి స్థాయిలో దేవస్థానానికి అప్పగించినట్లు స్పష్టీకరణ..



**మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , జూన్ 14, (ప్రజా ప్రతిభ ):**

శ్రీశైలం దేవస్థానం కాటేజ్ వినియోగంపై వెలుగులోకి వచ్చిన, వివాదం రాష్ట్ర రాజకీయాల్లో తుఫాను రేపుతున్న నేపథ్యంలో, వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి అత్యంత విస్తృత స్థాయిలో స్పందించారు. తనపై జరుగుతున్న ఆరోపణలు పూర్తిగా అసత్యమని, కావాలనే ఉద్దేశపూర్వకంగా రాజకీయ దుష్ప్రచారం జరుగుతోందని ఆయన తీవ్రంగా మండిపడ్డారు. పరమ పవిత్రమైన శ్రీశైలం శివ క్షేత్రాన్ని రాజకీయాల కేంద్రంగా మార్చే ప్రయత్నం జరుగుతోందని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. భక్తుల సౌకర్యం కోసం స్వంత నిధులతో కాటేజ్ నిర్మాణం చేపట్టామని, దేవస్థానం అనుమతులతోనే నిర్మాణం పూర్తయిందని ఆయన స్పష్టం చేశారు.బూచేపల్లి సుబ్బారెడ్డి, బూచేపల్లి కమలాకర్ రెడ్డి పేర్లపై కేటాయించిన స్థలంలో ఈ కాటేజ్ నిర్మాణం జరిగిందని, భక్తుల అవసరాల దృష్ట్యా అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు.భక్తుల సేవే ప్రధాన లక్ష్యంగా ఈ నిర్మాణం జరిగిందని ఆయన చెప్పారు. కాటేజ్ నిర్మాణం పూర్తయిన వెంటనే పూర్తిస్థాయిలో దేవస్థానం అధికారులకు అప్పగించినట్లు ఆయన స్పష్టం చేశారు. తాళాలు కూడా దేవస్థానం అధికారులకే హ్యాండ్ ఓవర్ చేసినట్లు తెలిపారు. అప్పటి నుండి కాటేజ్ తమ ఆధీనంలో ఎప్పుడూ లేదని ఆయన పేర్కొన్నారు. గత అక్టోబర్ 16న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శ్రీశైలం పర్యటన సందర్భంగా కూడా కాటేజ్ తాళాలు దేవస్థానం మరియు రెవెన్యూ శాఖ వద్దే ఉన్నాయని, అలాగే మహాశివరాత్రి సమయంలో కూడా అదే పరిస్థితి కొనసాగిందని ఆయన వివరించారు. తాము కాటేజ్‌ను వ్యక్తిగతంగా వినియోగించలేదని ఆయన స్పష్టం చేశారు. తనపై మీడియాలో వస్తున్న మూడు నోటీసుల అంశాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.ఎటువంటి అధికారిక నోటీసులు తనకు అందలేదని స్పష్టం చేశారు. ఒకవేళ నోటీసులు పంపినట్లు చెబితే రిజిస్టర్డ్ పోస్టు రికార్డులు, డెలివరీ సాక్ష్యాలు బయటపెట్టాలని ఆయన కోరారు. తప్పు నిరూపిస్తే శ్రీశైలం ఆలయ ప్రాంగణంలోనే క్షమాపణ చెప్పేందుకు సిద్ధంగా ఉన్నానని ఆయన మరోసారి స్పష్టం చేశారు. అదే



సమయంలో నిరూపించలేకపోతే ఆరోపణలు చేసినవారు కూడా అదే ఆలయ ప్రాంగణంలో క్షమాపణ చెప్పాలా అని ఆయన ఘాటుగా ప్రశ్నించారు. ఈ వ్యాఖ్యలతో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. దేవుడి పేరుతో రాజకీయాలు చేస్తున్నారని ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని మీడియా సంస్థలు కావాలనే తమ కుటుంబంపై, తప్పుడు కథనాలు ప్రచారం చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. ప్రజల దృష్టిని మరల్చేందుకు ఈ వివాదాన్ని కావాలనే ముందుకు తెస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. తమ కుటుంబం తరఫున అనేక సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయని ఆయన వివరించారు. దేవాలయాల అభివృద్ధి, అన్నదాన కార్యక్రమాలు, పేదలకు సహాయం వంటి కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బూచేపల్లి వెంకయ్యమ్మ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక దేవాలయాలకు విరాళాలు ఇచ్చామని, భక్తుల కోసం వసతి సౌకర్యాలు కల్పించామని తెలిపారు. వేలాది మంది భక్తులకు అన్నదానం చేసిన అనుభవాలు తమ కుటుంబానికి ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. కాటేజ్ నిర్మాణానికి ఉపయోగించిన అన్ని వస్తువులు, ఏసీలు, మంచాలు, సోఫాలు, ఫర్నిచర్, విద్యుత్ పరికరాలు సహా మొత్తం దేవస్థానానికి అప్పగించినట్లు లిఖితపూర్వకంగా తెలిపారు. భక్తుల సౌకర్యం కోసం అన్ని ఏర్పాట్లు పూర్తిగా దేవస్థానానికి అందజేశామని ఆయన స్పష్టం చేశారు. ఈ వివాదం ఒక్కసారిగా రాష్ట్ర రాజకీయాల్లో పెద్ద చర్చగా మారిందని, అధికార--ప్రతిపక్ష వర్గాల మధ్య మాటల యుద్ధానికి దారితీసిందని విశ్లేషకులు పేర్కొంటున్నారు. దేవస్థానం నుండి పూర్తి స్థాయి అధికారిక వివరణ రావలసివుంది.ఈ ఘటనతో శ్రీశైలం దేవస్థానం కాటేజ్ వ్యవస్థ, నిబంధనల అమలు, ఆలయ ఆస్తుల వినియోగ విధానం, పెద్ద ఎత్తున చర్చ మొదలైంది.

# క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేసిన జంకె

**మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , జూన్ 14, (ప్రజా ప్రతిభ ):**

మార్కాపురం మండల పరిధిలోని వేములకోట గ్రామం నందు వైయస్సార్సీపి యువత ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు మార్కాపురం మాజీ ఎమ్మెల్యే,నెల్లూరు పార్లమెంటు పరిశీలకులు జంకె వెంకటరెడ్డి ఆదివారం న బహుమతులను అందజేశారు..ఈ నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి మాట్లాడుతూ యువత చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని కోరారు.ప్రభుత్వ ఉద్యోగాలలో క్రీడలకు సముచిత స్థానం ఉంటుందని తెలిపారు..తద్వారా క్రీడలు ఆడడం ద్వారా మానసిక ప్రశాంతతకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు..ఇంతటి మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన వైయస్ఆర్సీపీ యువతను జంకె వెంకటరెడ్డి అభినందించారు.వేములకోట వైఎస్ఆర్సిపి యువత ఇటువంటి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం,తద్వారా యువతను క్రీడల్లో ప్రోత్సహించడం మంచి శుభ పరిణామం అని అయన వెల్లడించారు.వైసిపి ప్రభుత్వం హయాంలో క్రీడలకు ప్రముఖ స్థానం కల్పించారని తెలిపారు..గ్రామాలలో ఉండే యువతను క్రీడలలో ప్రోత్సహించడానికి ఆడుదాం ఆంధ్ర అనే కార్యక్రమాన్ని నిర్వహించి క్రీడలలో నైపుణ్యం ఉన్న వారిని గుర్తించి వారిని అన్ని విధాలుగా ప్రోత్సహించిన ఘనత వైసిపి అధినేత,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి చెందుతుందని కొనియాడారు..ఇదే స్ఫూర్తితో ఎప్పుడు ఎన్నికలు జరిగినా వైఎస్ఆర్సిపి యువత తిరిగి మరల వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకొనుటకు కంకణ బద్దులై పని చేయాలని కోరారు..వైసిపి ప్రభుత్వ హయాంలో పేదలు,బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం చేసిన సంక్షేమాన్ని ప్రజలకు గుర్తుచేయాలని వెల్లడించారు..వైయస్ జగన్మోహన్ రెడ్డి మరల ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందని పేర్కొన్నారు..వైసిపి నాయకులు,కార్యకర్తలు వైఎస్ జగన్మోహన్ రెడ్డిని తిరిగి మరల ముఖ్యమంత్రి చేసుకొనుటకు శక్తివంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ధర్మ నాయక్, సయ్యద్ గౌస్ మోహిద్దీన్, సాంభ, శివారెడ్డి, పంభీ



వెంకటరెడ్డి, సుబ్బారెడ్డి తదితర వైసీపీ నాయకులు,కార్యకర్తలు క్రీడాకారులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

# గౌడ సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలి

## గౌడ సంక్షేమ సంఘం జిల్లా తిరకాల శీనయ్య గౌడ్

**గూడూరు చిల్లకూరు జూన్ 14 ప్రజా ప్రతిభ**

నెల్లూరు జిల్లా గూడూరు. రాష్ట్రంలో గౌడ కులస్తుల సంక్షేమానికి తాటి,ఈత, కొబ్బరి వృక్షాల పెంపకం కోసం ప్రత్యేక ఫామ్ ఏర్పాటుచేసి ఆదుకోవాలని నెల్లూరు జిల్లా గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు తిరకాల శీనయ్య గౌడ్ పేర్కొన్నారు. నూతనంగా ఎన్నికైన జిల్లా గౌడ సంక్షేమ సంఘం జిల్లా పర్యటనలో భాగంగా ఆదివారం చిల్లకూరు మండలపరిది తూర్పు కనుపూరు గ్రామంలో గౌడ సంఘీయుల ఆత్మీయ సమావేశాన్ని జిల్లా అధ్యక్షులు తిరకాల శీనయ్య గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. నూతన కమిటీని గౌడ సంఘీయులు శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు.అనంతరం గౌడ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తిరకాల. శీనయ్య గౌడ్ మాట్లాడుతూ జనాభాపరంగా గౌడ కులస్తులు మండల, జిల్లా, రాష్ట్ర రాజకీయాలపై ప్రభావం చూపే నాయకులగా ఇక్కడి నుంచి ఎదగాలని, యువత అన్ని రంగాల్లో రాణించి, విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. గీత వృత్తిదారుల సాధికారత కోసం పనిచేస్తామని, తాటి ఉత్పత్తులకు మార్కెటింగ్ అవకాశాల కోసం కృషి చేస్తామని, తాటి ఆధారిత పరిశ్రమల ఏర్పాటు అభివృద్ధి కోసం పనిచేస్తామని, రాష్ట్రంలో పది లక్షల తాటి చెట్లు నాటడం పర్యావరణాన్ని పరిరక్షించడం చేస్తామన్నారు. ప్రభుత్వాలు ఎన్ని మారినా కల్లుగీత కుటుంబీకులను ఆదుకోవడం లేదని వారిని ఆదుకునే విధంగా ప్రభుత్వాలు కృషి చేయాలని ఆయన తెలిపారు. కులవృత్తి పునరుద్ధరణ ఆధునిక శాస్త్ర సాంకేతికను అందించడం గీతనన్నల ప్రాణాలు కాపాడడం, గీత కార్మికులకు ప్రమాద బీమా అమలు చేయించడం, బాధిత కుటుంబాలను ఆర్థిక భరోసా కల్పించడం, గీతనన్నలను ప్రభుత్వం ఆదుకునేలా పనిచేస్తామని హామీ ఇచ్చారు. గౌడ్ గీత కార్మికులు, వృద్దులు, వితంతువులు, వికలాంగులు, పెన్షన్లు పొందేందుకు గీత కార్మికులు విధిగా లైసెన్సులు పొందాలని గుర్తింపు కార్డులు కలిగి ఉండాలని గ్రామాలలో సొసైటీల ఏర్పాటుకు పాటుపడతామని హామీ ఇచ్చారు. సొసైటీ భవనాల నిర్మాణం కోసం కృషి చేస్తామని తెలిపారు. మద్యం బెల్ట్ షాపుల నిరోధానికి ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని, గ్రామ గ్రామాన గౌడులను









సమీకరించి వారిని జాగృతం చేసి సమర్థవంతమైన నాయకులగా తయారు చేస్తామన్నారు. జాతీయ నాయకుల స్ఫూర్తితో పని చేయాలని సర్దార్ సర్వాయి. పాపన్న గౌడ్, గౌతు. లచ్చన్న గౌడ్ వారసత్వాన్ని అందుపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘీయులు ఎల్లసిరి బాల చెన్నయ్య గౌడ్,అన్నం. దయాకర్ గౌడ్, దద్దోలు. చక్రపాణి గౌడ్, తుళ్లూరు మల్లికార్జున గౌడ్ జడపల్లి. రాజారావు గౌడ్, ముక్కు. రాధాకృష్ణ గౌడ్, శేఖర్ గౌడ్,మారు బోయిన. శ్రీనివాసులు గౌడ్, ఉప్పల ప్రసాద్ గౌడ్ ,పంది ధనుంజయ గౌడ్ దాసరి. రాజేంద్ర గౌడ్, ఉప్పల. శ్రీహరి గౌడ్, రావుల సుబ్రహ్మణ్యం గౌడ్ తిరకాల మోహన్ బాబు గౌడ్ దద్దోలు. పవన్ తేజ గౌడ్, కోసూరు. వెంకట సుబ్బయ్య గౌడ్ రావుల వెంకటేశ్వర్లు గౌడ్ వెంకటేశ్వర్లు గౌడ్,ఎల్లసిరి కోటయ్య గౌడ్, గౌడ్ కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా ఘన సత్కారం



**కుప్పం, జూన్ -14(ప్రజా ప్రతిభ):**

ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా రక్తదానం చేసిన దాతలకు ఘన సత్కారం చేశారు.ప్రపంచ రక్తదాతల దినోత్సవ సంధర్భంగా కుప్పం ఏరియా హాస్పిటల్ నందు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముందుకు వచ్చి సంతోషంతో రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన వారికి సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ వైస్ చైర్మన్ భారతి త్రిలోక్ , డైరెక్టర్ డాక్టర్ ప్రశాంత్ , మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ విజయకుమారి , లయన్స్ క్లబ్ జోనల్ ఛైర్పర్సన్ మహేష్ , హాస్పిటల్ ఆర్ఎంఓ డాక్టర్. శ్యామల , డాక్టర్ గణపతి , గంగమ్మ గుడి డైరెక్టర్ జయరాం మరియు హాస్పిటల్ బ్లడ్ బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## భగవద్గీత సృష్టిలో తొలి దైవ గ్రంథం త్రైత సిద్ధాంత ప్రచారకులు



**కుప్పం, జూన్ 14, (ప్రజా ప్రతిభ):**

సృష్టిలో తొలి దైవ గ్రంథం భగవద్గీతేనని, ప్రపంచంలోని ప్రతి మానవుడికి గీతా జ్ఞానం అవసరమని త్రైత సిద్ధాంతం--ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక కుప్పం శివపురం కమిటీ సభ్యులు తెలిపారు. కుప్పం మండలంలోని వెండుగంపల్లి, మేల్నాసి గ్రామాల్లో ఆదివారం త్రైత సిద్ధాంత భగవద్గీతతో పాటు అనుబంధ ఆధ్యాత్మిక గ్రంథాల పరిచయ కార్యక్రమాన్ని కుప్పం కమిటీ అధ్యక్షులు కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ద్వాపర యుగంలో కురుక్షేత్ర యుద్ధభూమిలో అర్జునుడికి శ్రీకృష్ణుడు భగవద్గీత బోధించినట్లు వివరించారు. గీతలో పేర్కొన్న విధంగా ఈ జ్ఞానం సృష్టి ఆదిలోనే సూర్యునికి, అనంతరం మనువుకు, ఇక్ష్వాకుడికి అందిందని తెలిపారు. కాలక్రమేణా ధర్మజ్ఞానం మరుగునపడటంతో శ్రీకృష్ణుడు తిరిగి అర్జునుడికి ఆ జ్ఞానాన్ని గుర్తు చేశాడని అన్నారు. భగవద్గీతలోని ధర్మ సూత్రాలు ప్రతి వ్యక్తి జీవితానికి మార్గదర్శకమని, వాటిని ఆచరించడం ద్వారా సమాజంలో నైతిక విలువలు పెంపొందుతాయని తెలిపారు. గీతా సందేశాన్ని గ్రామీణ ప్రాంతాలకు విస్తృతంగా తీసుకెళ్లేందుకు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం -- ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక కుప్పం, శివరాంపురం కమిటీలకు చెందిన కృష్ణమూర్తి, ప్రకాష్, రంగప్ప, శరవణ, చందు, శివకృష్ణ, రాణి, విమల, భవాని, వాణి, వెంకటలక్ష్మి, బిందు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్‌పై కార్యకర్తలకు అవగాహన

### ఓటరు ధృవీకరణ ప్రక్రియలో అప్రమత్తంగా ఉండాలి: పీఎస్ మునిరత్నం



**కుప్పం, జూన్ 14, (ప్రజా ప్రతిభ):**

కుప్పం నియోజకవర్గ పరిధిలో ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై పార్టీ శ్రేణులకు అవగాహన కల్పించే ఉద్దేశంతో ఆదివారం పలుచోట్ల సమావేశాలు నిర్వహించారు. ఆయా క్లస్టర్ ఇన్‌చార్జీల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాలకు ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షుడు పీఎస్ మునిరత్నం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గుడుపల్లి మండల పరిధిలోని రాళ్ల గంగమ్మ ఆలయ ఆవరణలో 5, 6 క్లస్టర్లకు సంబంధించిన నాయకులు, కార్యకర్తలతో అవగాహన సమావేశం నిర్వహించగా, 7, 10, 11, 12 క్లస్టర్లకు సంబంధించిన సమావేశం కుప్పం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా మునిరత్నం మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో ఓటరు జాబితా ప్రాముఖ్యతను వివరించారు. ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టడంలో ఉన్న ఉద్దేశ్యాన్ని వివరించి, అర్హులైన ప్రతి ఓటరు జాబితాలో ఉండేలా చూడడంతో పాటు అనర్హుల పేర్ల తొలగింపునకు ఈ ప్రక్రియ ఉపయోగపడుతుందని తెలిపారు. ఓటరు వెరిఫికేషన్ సమయంలో క్లస్టర్ ఇన్‌చార్జీలు, బూత్ స్థాయి కార్యకర్తలు (బీఎల్‌వోలు), ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఓటర్ల వివరాల ధృవీకరణలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని, ప్రజలకు సరైన అవగాహన కల్పించి ప్రక్రియను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశాల్లో వివిధ క్లస్టర్ల ఇన్‌చార్జీలు, పార్టీ నాయకులు, బీఎల్‌వోలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా ప్రతిభ
ఆంధ్రప్రదేశ్ జిల్లాలు
AndhrapradeshDistricts
Praja Pratibha Telugu Daily
www.prajapratibha.in Prajapratibha.2013@gmail.com
సోమవారం
జూన్ 15 2026

## గంగమ్మ సేవలో కర్ణాటక

# అడిషనల్ డీజీపీ చంద్రశేఖర్



చౌడేపల్లి జూన్ 14(ప్రజా ప్రతిభ)

శక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మను కర్ణాటక అడిషనల్ డీజీపీ చంద్రశేఖర్ దర్శించుకున్నారు ఆయనతోపాటు ఆయన సతీమణికి ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు అనంతరం అమ్మవారి దర్శన భాగ్యం కల్పించారు మండపంలో వేద ఆశీర్వాదం అమ్మవారి మెమొంటో పవిత్ర తీర్థ ప్రసాదాలు అందించి సత్కరించారు కాగా అమ్మవారి జీవిత చరిత్రను ఆయన కు అర్చకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కర్ణాటక పోలీసు సిబ్బంది ఆలయ అధికార అర్చక సిబ్బంది పాల్గొన్నారు

## ట్రిపుల్ ఐటీ కి చౌడేపల్లి

# ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎంపిక

చౌడేపల్లి జూన్ 13 (ప్రజా ప్రతిభ)



ట్రిపుల్ ఐటీ కి చౌడేపల్లి ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించిన విద్యార్థిని ఎంపికైనట్లు ప్రధాన ఉపాధ్యాయుడు ఉమా శంకర్ రెడ్డి తెలిపారు స్థానిక పాఠశాలలో ఆయన మాట్లాడుతూ చౌడేపల్లి కి చెందిన నందిని బాయి ఇటీవల జరిగిన పది పరీక్షలలో 575 మార్కులు సాధించి టాపర్ గా నిలిచింది ఈ క్రమంలో ఒంగోలు ట్రిపుల్ ఐటీ కి విద్యార్థిని ఎంపికైనట్లు ఆయన వివరించారు ట్రిపుల్ ఐటీ కి ఎంపికైన నందిని బాయి ని ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు తల్లిదండ్రులు గ్రామస్తులు అభినందించారు.

## భగవాన్ శ్రీ సత్యసాయి సేవా

## సంస్థ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం...




వెంకటగిరి, జూన్ 14(ప్రజా ప్రతిభ ):



రాష్ట్రవ్యాప్తంగా భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సంస్థలు ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం జూన్ మాసంలో ఏదో ఒక గ్రామాన్ని ఎంచుకొని ఆ గ్రామంలోని ఒక మందిరంలో మందిరాన్ని పరిశుభ్రం చేయుట ,చుట్టుపక్కల మొక్కలు నాటు కార్యక్రమం, అనంతరం భజన, సత్సంగము కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఇందులో భాగంగా వెంకటగిరి సత్యసాయి సేవా సమితి సంస్థ వారు బాలాయపల్లి మండలం మల్లెమాల గ్రామాల్లో మందిరం నందు పరిశుభ్రత కార్యక్రమం, చెట్లు నాటే కార్యక్రమం, భజన సత్సంగము , 70 మందికి నారాయణ సేవ(అన్న దానం)కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వెంకటగిరి సత్యసాయి సేవా సమితి కన్వీనర్ రామ్మోహన్, సత్యసాయి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## స్వర్గీయ ఎస్పీ బాలసుబ్రమణ్యంకు ఘన నివాళులు



వెంకటగిరి, జూన్ 14(ప్రజా ప్రతిభ ):

నెల్లూరు పట్టణం మినీ బైపాస్ లోని గాన గంధర్వులు స్వర్గీయ ఎస్పీ బాలసుబ్రమణ్యం విగ్రహం వద్ద చేతన సంస్థ ఆధ్వర్యంలో, శేషగిరిశం అధ్యక్షతన సినీ నటులు శుభలేఖ సుధాకర్ సినీ సంగీత దర్శకులు వీణపాణి( మిధునం సినీ సేమ్) ఎస్పీ బాలు విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం ఎస్పీ బాలసుబ్రమణ్యం సినీ పరిశ్రమకు అందించిన సేవలను కొనియాడారు. అలాగే నూతన గాయని, గాయకులకు ఆయన మార్గదర్శకులని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సినీ రచయిత రాజేంద్రకుమార్, కిన్నెర సంస్థ మద్దాలి రఘురాం, మురళీకృష్ణ హోటల్స్ అధినేత వీరిసెట్టి హజరత్ బాబు, నలుబోలు బలరామయ్య నాయుడు, టీ. వి నటులు శింగంశెట్టి మురళీమోహన్ రావు, కళాంజలి శ్రీనివాస్ చక్రవర్తి, మదన్మోహన్ నలుబోలు, ఎం.సుబ్రహ్మణ్యం, సంగీత కళాకారులు, బాలు మిత్రులు, అభిమానులు పాల్గొన్నారు.


## వైద్యానికి డబ్బుల్లేక

# రోడ్డు లేక గిరిజన బాలిక అవస్థలు

### 'మాతృభూమి సేవా సంఘం' ఆర్థిక సాయం..

### తమ గ్రామాన్ని ఆదుకోవాలని మంత్రి గుమ్మడి సంధ్యారాణికి గ్రామస్తుల వేడుకోలు..

అనంతగిరి,న్యూస్ :అరకులోయ జూన్ 14 (ప్రజాప్రతిభ ):



తీవ్ర ఆర్థిక ఇబ్బందులు, కనీస రహదారి సౌకర్యం లేక వైద్యం అందక మంచాన పడిన నిరుపేద గిరిజన బాలిక పోయి శైలు (16) కుటుంబానికి "మాతృభూమి సేవా సంఘం" కొండంత అండగా నిలిచింది.పార్వతీపురం జిల్లా పాచిపెంట మండలం తంగలం గ్రామానికి చెందిన ఈ బాలిక కాళ్లు, చేతులు చచ్చుబడి గత ఏడాదిగా మంచానికే పరిమితమైంది.కూలి పనులు చేసుకునే తల్లిదండ్రులు ఉన్నదంతా వైద్యానికి ఖర్చు చేసి అప్పులపాలయ్యారు.ఆర్థిక స్తోమత పూర్తిగా సరిపోక, చివరికి విశాఖపట్నం ఆసుపత్రి నుండి నిరాశతో కూతురిని ఇంటికి తీసుకువచ్చేశారు.ఇటు పైసా లేని స్థితి, అటు గ్రామం నుండి ఆసుపత్రికి వెళ్లాలంటే 32 కి.మీ. డోలి మోత ద్వారానే వెళ్లాల్సిన రవాణా కష్టాలతో ఆ కుటుంబం కొట్టుమిట్టాడుతోంది.తమ గ్రామానికి రోడ్లు మంజూరయ్యాయని వినడమే తప్ప ఎటువంటి మార్పూ లేదని, ఇప్పటికైనా



తమకు రోడ్డు, వైద్యం అందించాలని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణిని గ్రామస్తులు వేడుకుంటున్నారు.ఈ దయనీయ స్థితిని గమనించిన మాతృభూమి సేవా సంస్థ డైరెక్టర్ ఇప్పలవలస గోపాలరావు, కార్యదర్శి కరకవలస నగేష్, జనసేన నాయకుడు చిట్టం మురళి, సభ్యులు మూర్తి, గోవింద్‌ల బృందం కాలినడకన గ్రామానికి చేరుకుంది.బాధిత కుటుంబాన్ని పరామర్శించి, తక్షణ వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 10,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వెంటనే ఉచిత మందులు కూడా అందజేశారు.అంతటితో ఆగకుండా, సంస్థ డైరెక్టర్ గోపాలరావు వెంటనే విశాఖపట్నం కేజీహెచ్ వైద్యులను సంప్రదించి మాట్లాడారు.బాలికను వెంటనే ఆసుపత్రిలో చేర్పించాలని కుటుంబ సభ్యులకు సూచించారు.వైద్యం విషయంలో ఎటువంటి సమస్యలు ఎదురైనా మాతృభూమి సేవా సంస్థ తమకు తోడు ఉంటుందని తల్లిదండ్రులకు గట్టి భరోసా ఇచ్చారు.ఈ ఆపత్కాలంలో దేవుడిలా వచ్చి ఆదుకున్న మాతృభూమి సేవా సంస్థ సభ్యులకు తంగలం గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

## ఆదివాసీ సంక్షేమ పరిషత్

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక!

### రాష్ట్ర ఉపాధ్యక్షుడు గా మరొకసారి

### వంతల నాగేశ్వ రావు ఏకగ్రీవ ఎంపిక

### చివరి శ్వాస వరకు ఆదివాసీ చట్టాలు హక్కులు రక్షణే ధ్యేయం: వంతల నాగేశ్వరావు

పాడేరు, న్యూస్ : అరకులోయ జూన్ 14(ప్రజాప్రతిభ ):





ఆదివాసీల హక్కుల రక్షణే , రాజ్యాంగబద్ధ చట్టాల పరిరక్షణ ప్రభుత్వ జీవో , ఎస్ అమలుకై అలుపెరగని పోరాటాలు చేస్తోన్న ప్రతిష్టాత్మక సంఘం "ఆదివాసీ సంక్షేమ పరిషత్ (ఏ ఎస్ పి )" ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని జాతీయ కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకుంది. పోలవరం జిల్లా గంగవరం మండల కేంద్రంలో జరిగిన రాష్ట్ర మహాసభల వేదికగా ఈ నూతన కమిటీ ఎన్నిక అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో ముగిసింది. ఈ మేరకు నూతనంగా ఎన్నికైన రాష్ట్రఉపాధ్యక్షులు వంతల నాగేశ్వరావు అధ్యర్యంలో గెమ్మెలి బొంజుబాబు అధ్యక్షత న అల్లూరి జిల్లా కమిటీ ఆదివారం జిల్లా కేంద్రం కార్యాలయం సుంద్రుపుట్టు (పాడేరు ) లో సమావేశం అయ్యి జిల్లా మండలం పంచాయతీ కమిటీ ఎన్నికలు విషయంచర్చించి తీర్మానం లు చేస్తూ జూన్ 10 న పోలవరం జిల్లా గంగవరం లో జరిగిన రాష్ట్రకమిటీ ఎన్నికలు గూర్చి అధికారిక పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఏకగ్రీవంగా ఎన్నికైన రాష్ట్ర నూతన అధికారిక కార్యవర్గ వివరాలు:రాష్ట్ర అధ్యక్షులు: కాకి మధు (ఏలూరు జిల్లా) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి: కుంజా శ్రీను (పోలవరం జిల్లా) రాష్ట్ర ఉపాధ్యక్షులు: వాబా యోగి (శ్రీకాకుళం జిల్లా), వంతల నాగేశ్వరావు (అల్లూరి సీతారామరాజు జిల్లా) రాష్ట్ర సహాయ కార్యదర్శి: కుంజం కృష్ణంరాజు (ఏలూరు జిల్లా) ?రాష్ట్ర కోశాధికారి: ఎడ్ల సూర్యనారాయణ (పార్వతీపురం మన్యం జిల్లా) వీరితో పాటు రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాలకు చెందిన మరో 20 మంది ముఖ్య నాయకులను రాష్ట్ర అధికారిక కార్యవర్గ సభ్యులుగా జాతీయ కమిటీ ఏకగ్రీవంగా ప్రకటించింది. అల్లూరి జిల్లా నుండీ నూతనంగా.చెండా లోహిదాసు, సమర్ది విజయకుమారి, కీల్లో బాబురావు, సోమేల బాలరాజు, లను రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గా నియమించిన జాతీయ కమిటీ కి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు వంతల నాగేశ్వరావు (ఆర్ టీ ఐ ) మాట్లాడు తు తనపై నమ్మకంతో మరొకసారి రాష్ట్రఉపాధ్యక్షులు గా నమ్మకం తో బాధ్యతలను అప్పగించిన జాతీయ కమిటీకి, మద్దతు తెలిపిన ప్రతి ఒక్క ఉద్యమ సోదరునికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆశయాలు, నియమ నిబంధనలకు కట్టుబడి.. ఆదివాసీ జాతి సంక్షేమం, ఏజెన్సీ ప్రాంతం అభివృద్ధి, ప్రత్యేక చట్టాల కఠిన అమలు, రాజ్యాంగ హక్కుల సాధన మరియు అంతరించిపోతున్న ఆదివాసీ అస్తిత్వ, భాషసాంస్కృతిక వైభవాన్ని కాపాడుకోవడం కోసం క్షేత్రస్థాయి నుండి రాజీలేని పోరాటం చేస్తానని ఆదివాసీసంక్షేమ పరిషత్ అనే పవిత్ర వేదికపై పనిచేయడం తనకు లభించిన అదృష్టంగా భావిస్తు జాతి హక్కుల కోసం తన చివరి శ్వాస వరకు పోరాటం కొనసాగిస్తూనే ఉంటానని స్పష్టం చేశారు. ఏజెన్సీ చట్టం 1/70,పెసా 1/1959ఎల్ టీ ఆర్ పై ?ప్రభుత్వాల వ్యతిరేక విధానాలపై ఉద్యమాలు ఉధృతం:కంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీల పట్ల అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక, చట్ట వ్యతిరేక విధానాలపై ఆదివాసీ సంక్షేమ పరిషత్ తరఫున రాబోయే రోజుల్లో ఉద్యమాలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఐదో షెడ్యూల్డ్ ఏజెన్సీ ప్రాంతాల్లో 1/70 భూ పరాధీనత నిరోధక చట్టం, పేసా (పెసా ) చట్టం, 2006అటవీ హక్కుల చట్టాల అమలులో విఫలమవుతున్న ఏజెన్సీ ప్రాంత ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్,రెవెన్యూ, పంచాయతీ రాజ్, ఐటీడీఏ మరియు కలెక్టరేట్ స్థాయి అధికారుల నిర్లక్ష్య వైఖరిపై తమ నిరంతర పోరాటాలు సాగుతాయని తేల్చిచెప్పారు.

### ప్రజాప్రతినిధులు వైఖరి మార్చుకోవాలి

జాతికి లభించిన సంపూర్ణ రిజర్వేషన్లు మరియు చట్టాల వల్ల ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులుగా ఉన్నత పదవులు పొందిన కొందరు ఆదివాసీ ప్రజాప్రతినిధులు.. నేడు సొంత జాతి హక్కుల సాధన కోసం పనిచేయడం మాని, కేవలం రాజకీయ పార్టీల స్వార్థ ప్రయోజనాల కోసం దాస్యం చేస్తూ జీవనం సాగించడం అత్యంత హేయమైన చర్య అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సదరు ప్రజాప్రతినిధులు తమ వైఖరిని మార్చుకోవాలని, చట్టసభలలో ఆదివాసీల రాజ్యాంగ హక్కుల సాధన కోసం, ఏజెన్సీ చట్టాల రక్షణ కోసం గంభీరంగా గళం విప్పాలని వంతల నాగేశ్వరావు (ఆర్ టీ ఐ )ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. తనతో పాటు నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన రాష్ట్ర కార్యవర్గ సభ్యులందరికీ ఆయన తన హృదయపూర్వక శుభాకాంక్షలు మరియు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో సమర్థి. సింహాద్రి (డి ఎమ్. ఏ పి ఎఫ్ డి సి, ఆర్ టీ డి ) మహిళ నాయకులు సమర్ది విజయకుమారి,గేమ్మల బొంజుబాబు, సోమేల బాలరాజు,జల్లి రాంబాబు జల్లి చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్రం వచ్చి 78 ఏళ్లు అయినా సరే

# మా గ్రామానికి ఇంకెప్పుడు అభివృద్ధి చేస్తారు

### మా గ్రామానికి రోడ్డు సౌకర్యం మోక్షం ఎప్పుడు మహాప్రభో

### ప్రభుత్వానికి వేడుకున్న టెంకు బిడ్డ గ్రామస్తులు ఆవేదన.

### ఆదివాసీ పరిరక్షణ సమితి అనంతగిరి మండల అధ్యక్షులు సోమల స్వామి రోడ్డు సౌకర్యం కోసం డిమాండ్.

అనంతగిరి, న్యూస్ అరకులోయ, జూన్ 14(ప్రజాప్రతిభ):







అల్లూరి జిల్లా: అనంతగిరి మండలం కొత్తూరు పంచాయతీ టెంకు బిడ్డ గ్రామస్తులు మారుమూల ప్రాంతంలో రోడ్డు లేక గన్నెల దేవుడమ్మ అనారోగ్యంతో బాధపడుతుండగా రోడ్డు సౌకర్యం లేక గ్రామస్తులు ఎత్తయిన కొండలు గుట్టలు పొదలతో కూడిన తుప్పలు డొంకలు దాటుకొని డోలి మోతతో టెంకు బిడ్డ నుండి కొత్తూరు వరకు సుమారు నాలుగు కిలోమీటర్లు దూరం నుంచి గ్రామస్తులు మోసుకొని ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ: మా మారుమూల గ్రామం కిరణ్ డల్ రైల్వే లైన్ పైన ఎత్తైన సుదూర కొండ ప్రాంతంలో మా టింకు బుడ్డి గ్రామం ఉన్నదని గ్రామస్తులు తెలిపారు స్వాతంత్రం వచ్చి 78 ఏళ్ళు గడుస్తున్నా సరే మా గ్రామానికి మంచి రోడ్డు సౌకర్యం గాని గ్రామస్తుల త్రాగటానికి మంచి నీరు సౌకర్యం గాని ఇప్పటివరకు లేవని గ్రామస్తులుఆవేదన చెందరు. ఎలక్షన్ వస్తే ఓట్లు కోసం వచ్చే నాయకులు ఉన్నారు కానీ అభివృద్ధి చేసే నాయకులు లేరు అన్ని గ్రామస్తులు మండిపడ్డారు. వస్తున్న స్థానిక ఎన్నికల్లో ఏ పార్టీ అభ్యర్థులు వచ్చిన మా గ్రామానికి రోడ్డు సౌకర్యం త్రాగునీరు సౌకర్యం కల్పిస్తేనే మా గ్రామానికి రావాలని కేవలం ఓట్ల కోసమే వస్తే ఏ పార్టీ నాయకుడైనా ఎంతటి వాడైనా మా గ్రామస్తులం నిలదీసి అడుగుతామని రోడ్డు సౌకర్యం మంచినీరు సౌకర్యం కల్పిస్తామని మాటిస్తే మా గ్రామానికి స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు అడుగుపెట్టాలని ఒక ప్రకటనలో ఆవేదన గ్రామ ప్రజలు వ్యక్తం చేశారు . ఆదివాసీ పరిరక్షణ సమితి అనంతగిరి మండల అధ్యక్షులు సోమేల స్వామి మాట్లాడుతూ, మారుమూల ప్రాంతంలో రోడ్లు త్రాగునీరు సమస్యలు ఎక్కువ ఉన్నాయని అటువంటి మారుమూల ప్రాంతాల్లో ఉన్న గ్రామాలకు రోడ్లు త్రాగునీరు సౌకర్యాలు కల్పించే విధంగా ప్రభుత్వం మరియు నియోజకవర్గ స్థానిక నాయకులు దృష్టి పెట్టి చొరవ చూపాలని ప్రభుత్వానికి స్థానిక నాయకులకుడిమాండ్ చేశారు. మండల కేంద్రంలో వచ్చిన నిధులు ఏమైపోతున్నాయి ఏం చేస్తున్నారు అని ప్రశ్నించారు. అధికారులు నాయకులు చాలా నిర్లక్ష్యం వల్లే రోడ్డు మంచినీటి మస్యలు తీరట్లేదు అని అన్నారు. ఈ గ్రామానికి ప్రభుత్వం స్థానిక పెద్దలు నియోజకవర్గ ఎంపీ ఎమ్మెల్యే దృష్టి పెట్టి ఇప్పటికైనా మా గ్రామానికి రోడ్డు సౌకర్యం త్రాగునీరు సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు వేడుకున్నారు. లేనియెడల అనంతగిరి మండల పరిషత్ లో జరిగే టి జి ఆర్ స్పందన కార్యక్రమంలో వచ్చే సోమవారం నాడు కాళీ బిందెలతో డోలీలతో మా గ్రామస్తుల మందరం తరలివచ్చి ఆందోళన చేపడతామని ఒక ప్రకటనలో హెచ్చరించారు.

## తుని చిన్నారి అదృశ్యం ఘటనపై
# ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆరా

**చిన్నారి ఆచూకీ కోసం ఎన్డీఆర్ఎఫ్, అటవీశాఖ బృందాలను రంగంలోకి దించాలని ఆదేశం**
**కాకినాడ ఎస్పీతో ఫోన్లో సమీక్షించిన ఉప ముఖ్యమంత్రి - దర్యాప్తు వేగవంతం చేయాలని సూచన**




**నక్కపల్లి , జూన్ 14, (ప్రజా ప్రతిభ)**

కాకినాడ జిల్లా తుని మండలం సీహెచ్ అగ్రహారంలో వారం రోజుల క్రితం అదృశ్యమైన చిన్నారి జ్ఞానేశ్వరి ఆచూకీ కనుగొనేందుకు మరింత విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పోలీసు శాఖను ఆదేశించారు. ఈ ఘటనపై శనివారం కాకినాడ జిల్లా ఎస్పీతో ఫోన్లో మాట్లాడి, చేపడుతున్న చర్యలపై సమీక్షించారు.

**400 మందికిపైగా సిబ్బందితో గాలింపు – డ్రోన్లతో అన్వేషణ**

ఇప్పటికే ఈ కేసుపై పలుమార్లు పోలీసు ఉన్నతాధికారులతో మాట్లాడిన ఉప ముఖ్యమంత్రి, తాజా పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బాలిక ఆచూకీ కోసం 400 మందికిపైగా సిబ్బంది గాలింపు చర్యల్లో పాల్గొంటున్నారని, అత్యాధునిక డ్రోన్లతో ప్రతి అణువూ జల్లెడ పడుతున్నామని ఎస్పీ వివరించారు. చిన్నారి ఇంటి పరిసరాల్లోని 38 సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలించినట్లు తెలిపారు.

**ఎన్డీఆర్ఎఫ్, అటవీశాఖ నిపుణుల సేవలు వినియోగించుకోవాలి**

ప్రస్తుతం గాలింపులో పాల్గొంటున్న పోలీసు, ఎస్డీఆర్ఎఫ్ బృందాలతో పాటు ఎన్డీఆర్ఎఫ్ బృందాల సేవలను కూడా వినియోగించుకోవాలని పవన్ కళ్యాణ్ సూచించారు. దట్టమైన అడవుల్లోకి సైతం వెళ్లగలిగే అటవీశాఖ నైట్ వాచర్స్, బేస్ క్యాంప్ వాచర్స్, ఎక్స్పర్ట్స్ సహాయం తీసుకుని పరిసర అటవీ ప్రాంతాల్లో జల్లెడ పట్టాలని ఆదేశించారు. వారం రోజులు గడిచినందున దర్యాప్తును మరింత వేగవంతం చేయాలని స్పష్టం చేశారు.




**'జ్ఞానేశ్వరి క్షేమంగా తల్లి ఒడికి చేరాలి' – జనసేన వీర మహిళ "శ్రావణి సాయి"**

ఈ సందర్భంగా తుని జనసేన వీర మహిళ శ్రావణి సాయి మాట్లాడుతూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. "కన్నబిడ్డ కనిపించక కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న ఆ తల్లి ఆవేదన మాటల్లో చెప్పలేనిది. ఆ తల్లి గుండె కోత తీర్చాలని, చిన్నారి జ్ఞానేశ్వరి ఎలాంటి ఆపద లేకుండా క్షేమంగా తల్లి వడికి చేరాలని మనసారా కోరుకుంటున్నాను" అని అన్నారు. ఈ ఘటన తెలిసినప్పటి నుంచి తనకు నిద్ర పట్టడం లేదని, ప్రతి తల్లి మనసు తల్లడిల్లే విషాదమని శ్రావణి సాయి పేర్కొన్నారు. "ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్వయంగా చొరవ తీసుకుని పర్యవేక్షిస్తుండటం మాకెంతో ధైర్యాన్నిస్తోంది. పోలీసు యంత్రాంగం, అధికారులు అన్ని శక్తులూ ఉపయోగించి పాపను వెతికి తీసుకురావాలి" అని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆమె ఓరి గుంటల అమ్మవారిని దర్శించుకుని, జ్ఞానేశ్వరి సురక్షితంగా ఇంటికి చేరేలా చూడాలని ప్రత్యేక పూజలు చేసినట్లు తెలిపారు. "అమ్మవారి దయతో ఆ చిన్నారి తిరిగి వస్తుందని నమ్ముతున్నాం. తల్లిదండ్రులకు అండగా జనసేన పార్టీ ఎప్పుడూ ఉంటుంది" అని శ్రావణి సాయి భరోసా ఇచ్చారు.

## హాకీలో కాంస్య పతక విజేత
# గీతాశ్రీకి నక్కపల్లిలో ఘన స్వాగతం

**అంతర్జాతీయ వేదికపై సత్తా చాటిన గ్రామీణ క్రీడాకారిణి**
**మనభాల వాని పాలెం ముద్దుబిడ్డకు పౌర సన్మానం: డప్పు వాయిద్యాలు, బాణసంచాలతో ర్యాలీ**
**రాజకీయాలకు అతీతంగా టీడీపీ, వైసీపీ నేతల సంయుక్త సన్మానం**
**'గ్రామానికి గర్వకారణం' అంటూ గ్రామస్తుల హర్షాతిరేకం**
**ఒలింపిక్స్ లక్ష్యంగా ముందుకు సాగాలని నేతల ఆకాంక్ష**





**నక్కపల్లి, జూన్ 14 (ప్రజా ప్రతిభ):**

జపాన్లో ఇటీవల ముగిసిన మహిళల ఆసియా కప్ హాకీ అండర్-18 విభాగంలో కాంస్య పతకం సాధించి అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటిన నక్కపల్లి మండలం మనభాల వాని పాలెం గ్రామానికి చెందిన నమ్మి గీతాశ్రీకి ఆదివారం స్వగ్రామంలో అపూర్వ స్వాగతం లభించింది. బిఎస్ హాకీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పౌర సన్మాన కార్యక్రమంలో గ్రామం పండుగ వాతావరణాన్ని తలపించింది. ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి హైస్కూల్ హాకీ క్రీడా ప్రాంగణం వరకు డప్పు వాయిద్యాలు, బాణసంచా కాల్పుల మధ్య భారీ ర్యాలీ నిర్వహించారు. "భారత్ మాతా కీ జై", "గీతాశ్రీ జిందాబాద్" నినాదాలతో గ్రామ వీధులు మార్మోగాయి. మహిళలు హారతులతో ఆశీర్వదించారు.

**రాజకీయాలకు అతీతంగా నేతలు అభినందనల వెల్లువ**

పాయకరావుపేట నియోజకవర్గ టీడీపీ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ సంయుక్తంగా గీతాశ్రీని శాలువాతో సత్కరించి, జ్ఞాపిక అందజేశారు. క్రీడా విజయాలను ప్రోత్సహించడంలో రాజకీయాలకు తావు లేదని ఇరువురు నేతలు స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చి దేశానికి, రాష్ట్రానికి పేరు తీసుకురావడం గర్వకారణమని కొనియాడారు. భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించి ఒలింపిక్స్లో భారత్కు ప్రాతినిధ్యం వహించాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా గీతాశ్రీ మాట్లాడుతూ, "ఇది నా ఒక్కదాని విజయం కాదు, యావత్ గ్రామ విజయం. నా విజయం వెనుక తల్లిదండ్రులు, కోచ్లు, గ్రామ ప్రజల ప్రోత్సాహం ఉంది" అని తెలిపారు. గ్రామ పెద్దలు మాట్లాడుతూ, మనభాల వాని పాలెం నుంచి అంతర్జాతీయ క్రీడాకారిణి రావడం చరిత్రలో నిలిచిపోతుందని, గీతాశ్రీ స్ఫూర్తితో మరింత మంది గ్రామీణ యువత క్రీడల వైపు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఎస్ హాకీ ఫౌండర్ బలిరెడ్డి సూరిబాబు, అధ్యక్షులు చిన్న అప్పారావు, గాజులు రామచంద్రరావు, కార్యదర్శి కొల్నాటి తాతాజీ, కోచ్లు రాంబాబు, రంజిత్, నానాజీతో పాటు పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, క్రీడా సంఘాల నాయకులు, క్రీడాకారులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంతం నుంచి ప్రపంచ వేదికకు జపాన్లో జరిగిన ఆసియా కప్ హాకీ పోటీలు ముగించుకుని తొలిసారి పాయకరావుపేట నియోజకవర్గానికి వచ్చిన గీతాశ్రీకి లభించిన ఆదరణ, గ్రామీణ క్రీడాకారులకు స్ఫూర్తిగా నిలిచిందని నాయకులు అభిప్రాయపడ్డారు.

# మేడివాడ జెడ్పీ హైస్కూల్ 2011-12 బ్యాచ్ ఆత్మీయ కలయిక

**రావికమతం జూన్ 14, ప్రజా ప్రతిభ.**

రావికమతం మండలంలో ఉన్న మేడివాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2011-12 విద్యా సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక సమావేశం ఆదివారం స్నేహపూర్వక వాతావరణంలో ఘనంగా జరిగింది. దాదాపు పద్నాలుగు సంవత్సరాల తర్వాత ఒకేచోట కలుసుకున్న విద్యార్థులు ఆనాటి మధుర జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ భావోద్వేగాలకు లోనయ్యారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించి తమ కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థుల విజయాలను చూసి ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేస్తూ, సమాజంలో మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు. పాఠశాలలో గడిపిన రోజుల అనుభవాలు, తరగతి గదుల్లో జరిగిన సరదా సంఘటనలు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలకు సంబంధించిన జ్ఞాపకాలను ఒకరితో ఒకరు పంచుకుంటూ ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థి పినపాత్రుని ఆంజనేయులు మాట్లాడుతూ, తమ జీవితాలకు బలమైన పునాది వేసిన ఉపాధ్యాయుల సేవలు ఎన్నటికీ మరువలేనివని అన్నారు. ఉపాధ్యాయులు నేర్పిన క్రమశిక్షణ, నైతిక విలువలు, సమాజ సేవా భావన తమ ఎదుగుదలకు ఎంతో దోహదపడ్డాయని పేర్కొన్నారు. జీవితంలో ఎంత ఉన్నత స్థాయికి ఎదిగినా తమ మూలాలను, తమ పాఠశాలను మరువకూడదని, ప్రతి ఒక్కరూ సమాజానికి ఉపయోగపడే విధంగా సేవలు అందించాలని పిలుపునిచ్చారు. అలాగే పూర్వ విద్యార్థులంతా పరస్పరం తమ కుటుంబ, ఉద్యోగ, వ్యాపార విషయాలను పంచుకుంటూ స్నేహ బంధాలను మరింత బలోపేతం చేసుకున్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఆత్మీయ కలయిక కార్యక్రమాలను నిర్వహిస్తూ పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని నిర్ణయించారు.




ఈ ఆత్మీయ కలయిక సమావేశం పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయుల మధ్య ఉన్న అనుబంధాన్ని మరింత బలపరిచిన సందర్భంగా నిలిచిపోయింది. విద్యార్థులంతా తమ బాల్య జ్ఞాపకాలను మరోసారి గుర్తుచేసుకుంటూ ఆనందోత్సాహాలతో కార్యక్రమాన్ని ముగించారు.

## నిడిగల్లు పీ.ఏ.సీ.యస్ లో అప్కాబ్ ఎం.డీ, డీసీసీబీ సీ.ఈవో సందర్శన...





**వెంకటగిరి, జూన్ 14(ప్రజా ప్రతిభ ):**

బాలాయపల్లి మండలం నిడిగల్లు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్)లో అప్కాబ్ ఎం.డీ రామకృష్ణ, నెల్లూరు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (డీసీసీబీ) సీ.ఈవో శ్రీనివాసరావు ఆప్కాబ్ ఏ.జీ.యం మనీషా ఆదివారం సందర్శించారు. సహకార సంఘ కార్యాలయంలోని రికార్డులు పరిశీలన , సభ్యులకు అందిస్తున్న సేవలు, రుణాల పంపిణీ, వసూళ్ల ప్రక్రియ, రైతులకు అందిస్తున్న సహకార సేవలపై వారు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం ఆర్థిక లావాదేవీలు, ఖాతాల నిర్వహణ, ప్రభుత్వ పథకాల అమలు తీరును పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. రైతులకు మరింత మెరుగైన సేవలు అందించే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. సహకార రంగం బలోపేతానికి సంఘాలు పారదర్శకంగా పనిచేయాలని, రైతుల అవసరాలకు అనుగుణంగా సేవలను విస్తరించాలని అప్కాబ్ ఎండీ రామకృష్ణ పేర్కొన్నారు. డీసీసీబీ సీఈవో శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతులకు సకాలంలో రుణాలు, బ్యాంకింగ్ సేవలు అందేలా చర్యలు కొనసాగిస్తున్నామని తెలిపారు. సహకార సంఘం పనితీరుపై అప్కబ్ ఎండి సంతృప్తి వ్యక్తం చేస్తూ సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సంగం చైర్మన్ ఆది వెంకట కృష్ణారెడ్డి ,సొసైటీ సంఘం సీఈవో మనమాస సిద్దేశ్, డైరెక్టర్లు రాంబాబు, రామ్మోహన్, బ్రాంచ్ మేనేజర్ రమేష్, సూపర్వైజర్ గురునాథం, నారాయణ, సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

## రక్తదానం చేయండి
## ఆపదలో ఉన్న వారిని రక్షించండి.





**కోట చెందోడు జూన్ 14. ప్రజా ప్రతిభ**

నెల్లూరు జిల్లా కోట. అంతర్జాతీయ రక్తదాతల దినోత్సవం పురస్కరించుకొని నెల్లూరు జిల్లా కోట మండలం చెందోడు గ్రామంలో ఆదివారం ఎం.వి. రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. రక్తదాన శిబిరాన్ని ఎం.వి. రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలామోహన్ కృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం చేయండి ఆపదలో ఉన్న వారిని రక్షించాలని కోరుతూ గత 18 సంవత్సరాలుగా 2580 రక్తదాన శిబిరాలు నిర్వహించి వేలాదిమంది రక్తదాతల ద్వారా రక్తాన్ని సేకరించి నోవా బ్లడ్ బ్యాంక్ రెడ్ క్రాస్, మెడి పల్స్ శ్రీనివాస రక్త నిధి కేంద్రం వారికి రక్తాన్ని అందించి ఆపదలో ఉన్న వారిని ఆదుకున్నామని ఆయన తెలిపారు. నేటికీ 11500 సేవా కార్యక్రమాలు పూర్తి చేశామని దీనివల్ల తమకు ఎంతో ఆనందదాయకంగా ఉందని లీలా మోహన్ కృష్ణ తెలిపారు. రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసిన వెంటనే రక్త దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేస్తున్నారని ఆయన కొనియాడారు. రక్తదాతలకు ప్రశంసా పత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గూడూరు మేడిపల్స్ రక్తనిధి కేంద్రం ఇంచార్జ్ ఎం సురేష్, ల్యాబ్ టెక్నీషియన్ అనిల్, ఎం.వి రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలామోహన్ కృష్ణ, కార్యదర్శి ఎం విజయలక్ష్మి దువ్వూరు జగన్మోహన్ రెడ్డి రక్తదాతలు పాల్గొన్నారు.

ప్రజా ప్రతిభ
ఆంధ్రప్రదేశ్ జిల్లాలు
AndhrapradeshDistricts
Praja Pratibha Telugu Daily
www.prajapratibha.in Prajapratibha.2013@gmail.com
సోమవారం
జూన్ 15 2026

# చెత్తతో, నిండి ఉన్న గూడెం సెంటర్

## వేతనాలు చెల్లించక విధులకు దూరంగా ఉన్న కార్మికులు



**అల్లూరి జిల్లా గూడెం కొత్త వీధి జూన్ 14 ప్రజా ప్రతిభ**

అల్లూరి జిల్లా గూడెం కొత్త వీధి మండలం జికెవీధి పంచాయతీ పరిశుద్ధ కార్మికులకు 8నెలలు, నుండి వేతనాలు లేక 10రోజు నుంచి తమ విధులను దూరంగా ఉండటం వలన చెత్తతో నిండి ఉన్న గూడెం సెంటర్ ను, స్పందించిన సిపిఎం మండల కార్యదర్శి, అంపురంగి బుజ్జి బాబు, విలేకరులకు పంపిన పత్రిక ప్రకటన లో, మాట్లాడుతూ, 8నెలలు నుండి వేతనాలు, లేక 10రోజుగా చెత్తను తొలగించకుండా విధులకు దూరంగా ఉంటే, నిరంతరం స్థానిక మండల అధికారులు చూస్తూ, పట్టించుకోకుండా, ఉండటం దురదృష్టం కారం, తక్షణమే కార్మికులు వేతనాలు చెల్లించి, చెత్తను తోలగించాలని కోరారు చెత్తను తొలగించ చెత్తను తినడానికి, పశువులు భారీగా రోడ్డు మీదకు వచ్చి ఉండటం వలన ఏక్సిడెంట్ జరిగే ప్రమాదాలు ఉన్నాయి అని అన్నారు దీని దృష్టి లో పెట్టుకొని తక్షణమే చర్యలు చెపట్ట,ని, అన్నారు ఈకార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు కొల్లా బాలయ్య పాల్గొన్నారు

# వివేకానంద సేవా సమితి, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అగ్ని బాధిత కుటుంబాలకు ఆర్థిక చేయూత





**ప్రత్తిపాడు/తుని, జూన్14 (ప్రజా ప్రతిభ) :**

ఏలేశ్వరం పట్టణ పరిధిలోని 20వ వార్డులో క్వారీపేట కాలనీలో ఇటీవల రెండు ఇల్లు కరెంటు షార్ట్ సర్క్యూట్ తో పూర్తిగా దగ్ధమయ్యాయి.విషయం తెలుసుకుని వారిని ఆదుకునేందుకు వివేకనంద సేవా సమితి అధ్యక్షులు మైరాల నాగేశ్వరరావు,ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు వాగు రాజేష్ సంఘ సభ్యులు 30 వేల రూపాయల నగదు,రెండు బియ్యం బస్తాలు,బట్టలు,కూరగాయలు,నిత్యవసరాలు సరుకులు భోజనం ప్యాకెట్లు,బాధితులకు ఆర్థిక సాయం అందజేశారు.ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఇల్లు పూర్తిగా దగ్ధం అవడం చాలా దురదృష్టకరమన్నారు.బాధితులను ఆదుకునేందుకు వివేకానంద సేవ సమితి సభ్యులు, ఆర్యవైశ్య సంఘ సభ్యులు 30 వేల రూపాయలు ఆర్థిక సాయం, నిత్యవసర వస్తువులు బట్టలు అందించడం జరిగింది అన్నారు.దాతలు ఎవరైనా ఉంటే ముందుకు వచ్చి బాధితులను ఆదుకోవాలని, ప్రభుత్వ పరంగా కూడా నూతన గృహాల నిర్మించేందుకు ప్రభుత్వం చేయూతనివ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో గొల్లపూడి త్రిమూర్తులు,ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు అనంతారపు రాజు, కామేష్,సురేష్,బుగతా శ్రీను,అడపా సుబ్రహ్మణ్యం,జుత్తుల శ్రీను, రాయుడు చిన్న, పెండ్యాల రాజు, విరాట్ల రవి,రాతికింద సతీష్,బద్రిష్, సామంతుల గోపి, పసుపులేటి శ్రీను, గ్యాస్ కుమార్, వాగు రాకేష్, మట్టే చిన్ని,బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

# గోకవరం మండలం

# వెదురుపాక గ్రామంలో చుక్కల జింక మృతి



**గోకవరం జూన్ 14 (ప్రజా ప్రతిభ)**

గోకవరం మండలం వెదురుపాక గ్రామంలో జింక కొమ్ము విరిగిపోవడంతో అధికరక్తస్రావం అయ్యి జింక మృతి చెందినట్లుగా అటవీ అధికారుల నిర్ధారణ.. తిరుమలయపాలెం అటవి ప్రాంతం నుండి తప్పి వెదురుపాక గ్రామంలోకి వచ్చిన జింక..జింకను చూసి సఫారీలు చేసిన స్థానికులు..స్థానికుల సమాచారం తో జింక వద్దకు చేరుకున్న అటవీ అధికారులు..వైద్యులతో , రావడానికి గల కారణాలను పరిశీలిస్తున్న అటవీశాఖాధికారులు..

## మహిళలపై అనుచిత వ్యాఖ్యలు

# చేసిన మాజీ మంత్రిపై జనసేన నేతలు ఫైర్

### సభ్య సమాజం తలదించుకునేలా మాట్లాడారని నక్కపల్లి మండల జనసేన అధ్యక్షుడు “వెలగా సుధాకర్” ఆగ్రహం

**నక్కపల్లి, జూన్ 14, (ప్రజా ప్రతిభ) :**

మహిళలను కించపరిచేలా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ చేసిన వ్యాఖ్యలపై జనసేన పార్టీ నక్కపల్లి మండల అధ్యక్షుడు వెలగా సుధాకర్ తీవ్రంగా మండిపడ్డారు. రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనితపై అమర్నాథ్ శుక్రవారం చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ ఆదివారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ, “అమర్నాథ్ మహిళల పట్ల మాట్లాడిన మాటలకు సభ్య సమాజం తలదించుకుంటుందని మహిళలను కించపరిచే విధంగా మాట్లాడిన ఏ ప్రభుత్వమూ ముందుకు రాలేదు. తల్లిని, చెల్లిని బయటకు గెంటేసిన ప్రభుత్వం వైఎస్ఆర్ ప్రభుత్వమే” అని తీవ్ర విమర్శలు చేశారు.“రాష్ట్ర ప్రజలు మిమ్మల్ని చేతులెత్తి ఓడించినా మీకు ఇంకా బుద్ధి రాలేదని ప్రజలు మిమ్మల్ని మంత్రిగా అంగీకరించలేదన్న విషయాన్ని గుర్తుంచుకోండి” అంటూ అమర్నాథ్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు.మహిళా మంత్రిపై చేసిన వ్యాఖ్యలను తమ జనసేన పార్టీ తరఫున, పాయకరావుపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ గెడ్డం బుజ్జి తరఫున మా జనసేన వీర మహిళల తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. అనంతరం అమర్నాథ్ క్షమాపణ చెప్పాలంటూ నినాదాలు చేశారు.ఈ మీడియా సమావేశంలో మండల ప్రధాన



కార్యదర్శి తుమ్మల శ్యామ్ కిషోర్, కార్యదర్శులు ఎస్.గణపతి, డి.ఉమామహేశ్వరరావు, వీర్ల దుర్గారావు, మాజీ ఎంపీటీసీ రమణ, ఎస్.ఆదినారాయణ, నవీన్, బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

# గూడుపమ్మ తల్లిని దర్శించుకున్న హెట్రో డీజీఎం సత్యనారాయణ దంపతులు

**నక్కపల్లి, జూన్ 14, (ప్రజా ప్రతిభ) :**

నక్కపల్లి మండలం రేబాకలో కొలువుదీరిన శ్రీ గూడుపమ్మ తల్లి ఆలయాన్ని ఆదివారం ఉదయం హెట్రో(ప్రొడక్షన్) డీజీఎం కె. సత్యనారాయణ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు అర్చకులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు.అనంతరం అమ్మవారికి పసుపు, కుంకుమలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తమ గోత్రనామాలతో అర్చకులచే పూజా కార్యక్రమాలు జరిపించి, అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు.ఈ సందర్భంగా డీజీఎం సత్యనారాయణ మాట్లాడుతూ, ప్రకృతి రమణీయతలు, పచ్చని వనాల నడుమ వెలసిన గూడుపమ్మ ఆలయం అత్యంత అద్భుతంగా ఉందని కొనియాడారు. ఆలయ ప్రశాంత వాతావరణం మనసుకు ఎంతో ఆహ్లాదాన్ని కలిగించిందని పేర్కొన్నారు.అనంతరం గ్రామ మాజీ సర్పంచ్ సాదిరెడ్డి శ్రీనివాసరావు, మాజీ ఉప సర్పంచ్ సీహెచ్ శ్రీను, వెల్లంకి కాసబాబు, పోలినాటి నాయుడు, తోట గోవింద్ తదితరులు అమ్మవారి శేషవస్త్రంతో డీజీఎం సత్యనారాయణ దంపతులను ఘనంగా సత్కరించారు. ఆలయ కమిటీ సభ్యులు వారికి తీర్థప్రసాదాలు అందజేశారు.



## అధిక జ్యేష్ఠ అమావాస్యకు పోటెత్తిన భక్తులు

# రేబాక గూడుపమ్మ ఆలయం కిటకిట

**నక్కపల్లి, జూన్ 14, (ప్రజా ప్రతిభ) :**



అధిక జ్యేష్ఠ మాసంలో అమావాస్య తిథి ఆదివారం కలిసి రావడంతో రేబాకలోని శ్రీ గూడుపమ్మ అమ్మవారి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. రికార్డు స్థాయిలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.అచ్యుతాపురం, ఎలమంచిలి, పాయకరావుపేట, నక్కపల్లి, ఎస్. రాయవరం, కోటనందూరు, కత్తిపూడి తదితర మండలాల నుంచి వేలాదిగా భక్తులు ఆలయానికి పోటెత్తారు. ఆలయ ప్రాంగణంలోని అష్టాదశ శక్తిపీఠాల దేవతామూర్తులను, ఉపాలయాలను భక్తులు భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక హారతులు సమర్పించి, గోత్రనామాలతో ప్రత్యేక పూజలు చేయించుకున్నారు.ఆలయ ధర్మకర్త గొట్టుముక్కల శ్రీహరిరాజు ఆధ్వర్యంలో దాదాపు 500 మంది మహిళా భక్తులకు సౌభాగ్య



ప్రసాదంగా పసుపు కొమ్ములు, గాజులు పంపిణీ చేశారు. అధిక సంఖ్యలో భక్తులు ఆలయ పరిసరాల్లోనే వంటలు చేసుకుని సహపంక్తి భోజనాలు చేశారు. సాయంత్రం వరకు ఆలయ ప్రాంగణం భక్తులతో సందడిగా మారింది. భక్తుల రద్దీ దృష్ట్యా ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

# అంధకారంలో భాస్కరాపురం గ్రామం.!

### చినుకు పడితే చీకటే అది భాస్కరాపురం గ్రామ పరిస్థితి

### సమస్య పరిష్కరించకపోతే ఆందోళన తప్పదు.

### ఫోన్ కాల్ చేస్తే స్పందించని విద్యుత్ అధికారులు

### చుక్క నీరు కోసం మూడు రోజులుగా ఎదురుచూపులు

### త్రాగడానికి ప్రజలు అవస్థలు

### సచివాలయ అధికారులు గ్రామంపై కన్నెతి కూడా చూడని వైనం

### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.రమేష్ బాబు హెచ్చరిక



**నంద్యాల బ్యూరో జూన్ 14, ప్రజా ప్రతిభ :**






నంద్యాల జిల్లా జూపాడుబంగ్లా మండలం భాస్కరాపురం గ్రామంలో రాత్రి వేళలో ఒక్క చినుకు పడినా ఆ రాత్రంతా ఆ గ్రామంలో చీకటి తప్ప లైట్ల వెలుగు ఉండదని, అదే భాస్కరాపురం గ్రామ పరిస్థితి అని గత పది సంవత్సరాలుగా విద్యుత్తు కోసం పోరాటం కొనసాగిస్తున్నా అధికారులు నిమ్మకు నీరెత్తి నట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు. తక్షణమే భాస్కరపురం గ్రామానికి 24 గంటల కరెంటు లైన్ ఏర్పాటుకు నందికొట్కూరు ఎమ్మెల్యే కృషి చేయాలని లేని పక్షంలో ఆందోళన తప్పదని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.రమేష్ బాబు అన్నారు. ఆదివారం విద్యుత్తు కోతలకు నిరసనగా గ్రామ ప్రజలతో సంతకాలు సేకరించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏం. రమేష్ బాబు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు రాత్రి వేళల్లో విద్యుత్తు లేక భయందోలనలో జీవనం కొనసాగిస్తున్నారని, భాస్కరపురం గ్రామంలో ప్రతి సంవత్సరం వర్షాకాలం వస్తే చాలు ప్రజలు ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకుని భయం గుప్పిట్లో జీవించాల్సిన పరిస్థితి ఉందని, చిన్నపిల్లల నిద్ర పోతారో లేదో తెలియని పరిస్థితి ఉందన్నారు. రాత్రివేళలో ఫోన్ చేస్తే కనీసం విద్యుత్ అధికారులు ఫోన్ కూడా లిఫ్ట్ చేయలేని పరిస్థితి ఉందన్నారు. ఎన్నిసార్లు ఆందోళన చేసినా ఈ సమస్య పరిష్కారానికి అధికారులు కృషి చేయడం లేదన్నారు. విద్యుత్ లేకపోవడం వల్ల గత మూడు రోజుల నుండి ఒక్క చుక్క నీరు కూడా లేక త్రాగడానికి ప్రజలు ఇతర ప్రాంతాలకు బిందెలతో వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న పాతకోటలో 24 గంటల కరెంటు లైన్ ఉంది. పక్కనే ఉన్న భాస్కరపురంలో కరెంటు లేని పరిస్థితి ఉందన్నారు. గతం లో విద్యుత్ సబ్ స్టేషన్ కు ప్రతిపాదనలు పంపామని అయితే ఇంకా రాలేదని అధికారులు చెబుతూనే ఉన్నారన్నారు. ఈ రెండు నెలలు ప్రజలతో ఇబ్బందులకు గురి చేస్తే ఆందోళన తప్పదని చేతి దీపాలతో బయటికి రావాల్సిన పరిస్థితి వస్తుందని అధికారులు తక్షణమే సమస్య పరిష్కరించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రెండేళ్ల కాలయాపన చాలు...

## పేదల సామాజిక పింఛన్లు వెంటనే ఇవ్వండి

## పాటంశెట్టి సూర్యచంద్రఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి

గోకవరం జూన్ 14 (ప్రజా ప్రతిభ)





జగ్గంపేట నియోజకవర్గంలో పేదల కష్టాలను వివరిస్తూ పాలకులను, అధికారులను నిలదీసిన పాటంశెట్టి సూర్యచంద్ర.?పింఛన్లు రాక అవస్థలు పడుతున్న బాధితులు బూరుగుపూడి గ్రామంలో సూర్యచంద్రను కలిసి తమ కష్టాలను చెప్పి తమ సమస్య పరిష్కరించాలని కోరడంతో బాధితులకు ధైర్యం చెప్పి అండగా ఉంటామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చే వరకు పేదలకు పింఛన్లు, ప్రభుత్వ పథకాలు పూర్తి స్థాయిలో వచ్చే విధంగా పేదల పక్షాన పోరాడుతామని సూర్యచంద్ర స్పష్టం చేశారు.ఎన్నికల ముందు రంగురంగుల అబద్ధాలు చెప్పి, అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు దాటుతున్నా పేదలకు సామాజిక పింఛన్లు అందించడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని పాటంశెట్టి సూర్యచంద్ర ఆరోపించారు. జగ్గంపేట నియోజకవర్గంలో పింఛన్లు అందక నానా అవస్థలు పడుతున్న వృద్ధులు, వితంతువులు, వికలాంగుల బాధలు, కష్టాలు ప్రభుత్వానికి వివరించారు.స్థానిక ఎమ్మెల్యే, కూటమి ప్రభుత్వం ప్రజలను నిలువునా వంచించారన్నారు.ఎన్నికల ప్రచారంలో ప్రతీ పేదవాడికి పింఛన్ ఇస్తామని నమ్మబలికి ఓట్లు వేయించుకున్నారని గెలిచాక రెండేళ్లు గడుస్తున్నా అర్హులకు పింఛన్లు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని లబ్ధిదారుల పొట్టగొడుతూ, నిస్సిగ్గుగా విజయోత్సవాలు జరుపుకోవడం ప్రజాస్వామ్యానికే విరుద్ధమన్నారు. ఇప్పటికైనా ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించి ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలన్నీ నెరవేర్చాలని పాటంశెట్టి సూర్యచంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

# ప్రతీక ప్రకటన

# సమ్మె సైరన్ మోగించిన సత్యసాయి కార్మికులు...

## ఆగిన సత్యసాయి గోదావరి మంచినీళ్లు...

## మెరుగుపడని జీవితాలు






గోకవరం జూన్ 14 (ప్రజా ప్రతిభ)



తూర్పుగోదావరి జిల్లాలో శ్రీ సత్య సాయి త్రాగునీటి సిబ్బంది ఏడు నెలల జీతాలు పిఎఫ్ ఈయస్ఐ లేక ఇబ్బంది గురవుతున్న కారణంగా అలాగే ప్రాజెక్టు నీ జిల్లా పరిషత్ ద్వారా నిర్వహణ మెయింటినెన్స్ కలిపి చేయడం వల్ల సమ్మె చేస్తేనే కానీ జీతాలు వచ్చే పరిస్థితి కనబడటం లేదు పాత కాంట్రాక్టర్ జీతం ఇవ్వకుండా వదిలి వెళ్ళినారు అడిగితే నాకు సంబంధం లేదని చెప్తున్నారు ఇటీవల వచ్చిన కొత్త కాంట్రాక్టర్ మెయింటెనెన్స్ కి డబ్బులు పెట్టకపోవడం వల్ల ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు పరిస్థితిలో మార్పు రాలేదు దానివల్ల ప్రజలకు త్రాగునీరు అందించలేకపోతున్నామని బాధ ఒకవైపు కష్టపడి పనిచేస్తున్న జీతాలలు ఇవ్వడం లేదని మరొకవైపు రోజురోజుకు పెరుగుతున్న నిత్యవసర వస్తువులు ధరలను తట్టుకోలేక అప్పులు తెచ్చుకునీ ఇప్పటివరకు గడుపుకుంటూ రావడం జరిగింది ఇక అప్పు పుట్టే పరిస్థితి కూడా లేకపోవడం వలన దిక్కు తోచని పరిస్థితిలో ప్రభుత్వం వెంటనే నిధులు కేటాయించి ప్రాజెక్టుని పు ఆపరేషన్ మెయింటినెన్స్ సపరేట్ చేసి జీతాలు నెల నెల వచ్చే విధంగా ఏర్పాటు చేయాలని గత 20 రోజుల ముందే అధికారులకే కాంట్రాక్టర్ కి లెటర్ ఇచ్చిన స్పందన కరువు అవడం సమ్మె కి వెళ్లడం జరుగుతుందని ప్రజలు ఈ సమ్మెకు మద్దతుగా నిలబడాలని ప్రభుత్వం సత్యసాయి బాబా ఆశయాన్ని బతికించాలని వేడుకుంటూ సోమవారం నుంచి ప్రత్యక్ష పోరాటంలోకి వెళ్లడం జరుగుతుందని ప్రజా ప్రతినిధులకు అధికారులకు ప్రజలకు మీడియా ద్వారా సిబ్బంది యూనియన్ ప్రెసిడెంట్ పాటి శేషారావు, కట్టమూరు వీరబాబు, మహంతి వెంకటే, యు గణపతి, లక్ష్మీనారాయణ, రామకృష్ణ తెలియపరచడం జరుగుతుంది.

# జనసేన పార్టీ ఎమ్మెల్యే

# పంచకర్ల రమేష్ బాబు కు జన్మదిన శుభాకాంక్షలు

## తెలియజేసిన శృంగవరపుకోట నియోజకవర్గం జనసేన నాయకులు

విజయనగరం జిల్లా బ్యూరో, రమణ.జూన్ 14.(ప్రజాప్రతిభ)



పెందుర్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఎమ్మెల్యే కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.జన్మదిన వేడుకలలో భాగంగా ఏస్.కోట నియోజకవర్గ జనసేన నాయకులు వబ్బిన సన్యాసి నాయుడు ,జనసేన కొత్తవలస నాయకులు మొగ్గ ప్రశాంత్,లవకుమార్ లుఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు ని మర్యాదపూర్వకంగా కలిసి సాళువ కప్పి, పుష్పగుచ్ఛం (బొకే) అందజేసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రమేష్ బాబు ప్రజాసేవలో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని, ప్రజల ఆశయాలకు అనుగుణంగా సేవలు కొనసాగించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా వబ్బిన సన్యాసి నాయుడు మాట్లాడుతూ, జనసేన పార్టీ బలోపేతానికి మరియు ప్రజా సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే రమేష్ బాబు నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్న నాయకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని ఎమ్మెల్యే కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే రమేష్ బాబు దీర్ఘాయుష్షు, మంచి ఆరోగ్యం కలగాలని జనసేన శ్రేణులు ఆకాంక్షించాయి.



## స్టార్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

# రెండవ వార్షికోత్సవ సమావేశం





విజయనగరం జిల్లా బ్యూరో,రమణ (బీకాం బిఎల్) .జూన్ 14.
(ప్రజాప్రతిభ)

కొత్తవలస మండలంలో, ఈరోజు స్టార్ జర్నలిస్ట్ అసోసియేషన్ సభ్యులు ఆధ్వర్యంలో, అంగరంగ వైభవంగా, రెండవ స్టార్ జర్నలిస్ట్ వార్షికోత్సవ సందర్భంగా విలేకరులు సమావేశం నిర్వహించారు, ఈ యొక్క స్టార్ జర్నలిస్టుకి అసోసియేషన్ కి గౌరవ అధ్యక్షులుగా, 1. రిట్ట పల్లి అప్పన్న (ఉత్తరాంధ్ర సీనియర్ దళిత నాయకులు ) 2. ప్రెసిడెంట్ కాకర శ్రీనివాస్, 3. వైస్ ప్రెసిడెంట్ బోని రాంబాబు. 4. సెక్రెటరీ తుర్రు దేముడు 5. జాయింట్ సెక్రెటరీ వానపల్లి రమేష్ 6. ట్రెజరర్ ములపర్తి రమణ (బీకామ్, బి ఎల్ )7. జాయింట్ ట్రెజరర్ కోరాడ అప్పలసూరి 8. సీనియర్ నంబర్స్, 9.సీనియర్ జర్నలిస్ట్, వార్త నాయుడు, బోనీ శంకర్ 10. పి.రమేష్. 11. జి.గోవింద్, పట్నాల కృష్ణ ప్రసాద్ , నియమించడం జరిగింది, సభను ఉద్దేశించి స్టార్ జర్నలిస్ట్ అసోసియేషన్ సభ్యులు, మాట్లాడుతూ, పేద ప్రజలకు ఏ సమస్య వచ్చిన, మా స్టార్ జర్నలిస్ట్ అసోసియేషన్ సభ్యులను సంప్రదిస్తే, తగు న్యాయం జరిగేలా చేస్తామని, ఈ సందర్భంగా కొనియాడారు,

# మడకశిర అభివృద్ధికై మంత్రి

# సత్యకుమార్‌తో ఎమ్మెల్యే ఎంఎస్ రాజు భేటీ



ఉమ్మడి అనంతపురం జిల్లా బ్యూరో , జూన్ 14 (ప్రజాప్రతిభ)

, మడకశిర నియోజకవర్గ శాసనసభ్యులు ఎంఎస్ రాజు ఆదివారం సాయంత్రం ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు సత్యకుమార్ యాదవ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యంగా మడకశిర నియోజకవర్గంలో వైద్య మరియు ఆరోగ్య సేవలకు సంబంధించిన పలు కీలక అంశాలపై మంత్రితో ఎమ్మెల్యే ఎంఎస్ రాజు సుదీర్ఘంగా చర్చించారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో మౌలిక వసతుల అభివృద్ధి, వైద్యుల కొరత, అవసరమైన వైద్య సిబ్బంది నియామకం, అత్యవసర వైద్య సేవల బలోపేతం, మందుల సరఫరా, గర్భిణీలు మరియు బాలింతలకు మెరుగైన వైద్య సేవలు, గ్రామీణ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఆరోగ్య సేవలు వంటి అంశాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అలాగే మడకశిర నియోజకవర్గంలోని పీహెచ్‌సీలు , కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు మరియు ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రజలకు మరింత నాణ్యమైన వైద్య సేవలు అందేలా ప్రత్యేక చర్యలు చేపట్టాల్సిన అవసరాన్ని ఎమ్మెల్యే గారు వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవల విస్తరణతో పాటు ఆధునిక వైద్య పరికరాల అందుబాటు పెంచాలని మంత్రిని కోరారు.ఈ విషయమై మంత్రి సత్యకుమార్ యాదవ్ గారు స్పందిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యాన్ని అత్యున్నత ప్రాధాన్యంగా తీసుకుంటోందని పేర్కొన్నారు. మడకశిర నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన ప్రతిపాదనలను సానుకూలంగా పరిశీలిస్తామని, ఆరోగ్య రంగంలో మౌలిక సదుపాయాల బలోపేతానికి అన్ని విధాలుగా సహకరిస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు చేరేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని, గ్రామీణ--పట్టణ ప్రాంతాల మధ్య ఆరోగ్య సేవల వ్యత్యాసాన్ని తగ్గించేందుకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నామని మంత్రి తెలిపారు.

# సైబర్ వలలో 'లక్కీ భామ'



- ఫేక్ అకౌంట్లతో అభిమానులకు బురిడీ
- స్టార్ హీరోయిన్ మీనాక్షి చౌదరి పేరుతో నకిలీ ఖాతాలు
- అనుమానాస్పద లింకులు నమ్మొద్దని నటి హెచ్చరిక
- సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు

**టాకీస్:** సోషల్ మీడియా వేదికగా సైబర్ నేరగాళ్లు మరోసారి రెచ్చిపోయారు. సామాన్యులే కాకుండా సెలబ్రిటీలను సైతం టార్గెట్ చేస్తూ తమ నకిలీ జాలం విసురుతున్నారు. ఈ క్రమంలో తాజాగా టాలీవుడ్ స్టార్ హీరోయిన్ మీనాక్షి చౌదరి సైబర్ వలలో పడ్డారు. ఇన్‌స్టాగ్రామ్‌లో తన పేరుతో నడుస్తున్న కొన్ని నకిలీ (ఫేక్) ఖాతాలను ఆమె గుర్తించారు. ఈ అకౌంట్ల ద్వారా గుర్తుతెలియని వ్యక్తులు అభిమానులను మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, నెటిజన్లు అంతా అప్రమత్తంగా ఉండాలని ఆమె సామాజిక మాధ్యమాల ద్వారా హెచ్చరించారు.

### అధికారిక ఖాతానే నమ్మండి!

తన పేరుతో ఉన్న ఫేక్ ప్రొఫైల్స్ ద్వారా కొందరు దుండగులు తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయడంతో పాటు, వ్యక్తిగత సందేశాలు పంపుతున్నట్లు మీనాక్షి చౌదరి దృష్టికి వచ్చింది. దీనిపై ఆమె వెంటనే స్పందిస్తూ.. "బ్లూ టిక్ ఉన్న నా అధికారిక సోషల్ మీడియా ఖాతాను మాత్రమే ఫాలో అవ్వండి. నా పేరుతో వచ్చే ఎలాంటి అనుమానాస్పద సందేశాలు, ఆఫర్లు లేదా వెబ్‌సైట్ లింకులను క్లిక్ చేసి మోసపోవద్దు" అని అభిమానులను కోరారు.

### ఖాకీల ఆశ్రయం..

ఈ వ్యవహారాన్ని తీవ్రంగా పరిగణించిన మీనాక్షి చౌదరి.. ఇప్పటికే సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించినట్లు సమాచారం. తన పేరుతో చెలామణి అవుతున్న నకిలీ ఖాతాలను తక్షణమే తొలగించాలని, వాటిని నిర్వహిస్తున్న వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె తన ఫిర్యాదులో కోరినట్లు తెలుస్తోంది.

### ఆందోళన కలిగిస్తున్న 'ఐడెంటిటీ థెఫ్ట్'

ఇటీవల కాలంలో సినీ తారల పేర్లతో ఫేక్ అకౌంట్లు సృష్టించి అభిమానులను బురిడీ కొట్టించడం నిత్యకృత్యంగా మారింది. కేవలం తప్పుడు ప్రచారాలే కాకుండా, అభిమానుల నుంచి డబ్బులు వసూలు చేయడం వంటి మోసాలు కూడా వెలుగుచూస్తున్నాయి. సాంకేతికత పెరుగుతున్న కొద్దీ ఇలాంటి 'ఐడెంటిటీ థెఫ్ట్' (వ్యక్తుల గుర్తింపును దొంగిలించడం) నేరాలు పెరిగిపోతుండటం పట్ల ఇండస్ట్రీ వర్గాల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.

### మీనాక్షి ఒక్కరే కాదు...

గతంలోనూ టాలీవుడ్‌కు చెందిన పలువురు ప్రముఖ హీరోయిన్లు సైతం ఇటువంటి నకిలీ ఖాతాల బారిన పడ్డారు. కొందరు దుండగులు అచ్చం హీరోయిన్ల లాగే చాటింగ్ చేస్తూ అభిమానులను బుట్టలో వేసుకునే ప్రయత్నం చేశారు.

## 'కాంచన 4'లో లేడీ సూపర్ స్టార్

**లారెన్స్ హారర్ క్వీన్ గా నయనతార!**

- కథను మలుపు తిప్పే పవర్‌ఫుల్ ఫ్లాష్‌బ్యాక్ పాత్రలో నయన్
- రష్మిక స్థానంలోకి వచ్చిన చెన్నై చంద్రముఖి!
- పూజా హెగ్డే, నర్గిస్ ఫక్రీలతో తోడైన అదనపు గ్లామర్

**టాకీస్:** హారర్-కామెడీ సినిమాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన 'కాంచన' సిరీస్ నుంచి రాబోతున్న 'కాంచన 4' చిత్రంపై ఒక మైండ్ బ్లోయింగ్ న్యూస్ సినీ వర్గాల్లో తెగ వైరల్ అవుతోంది. రాఘవ లారెన్స్ దర్శకత్వంలో తెరకెక్కనున్న ఈ క్రేజీ ప్రాజెక్ట్‌లో టాలీవుడ్, కోలీవుడ్ లేడీ సూపర్ స్టార్ నయనతార ఒక పవర్‌ఫుల్ రోల్‌లో నటించబోతున్నట్లు గట్టిగా టాక్ వినిపిస్తోంది. కథను మలుపు తిప్పే ఒక బలమైన ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్‌లో ఆమె కనిపించనుందట. లారెన్స్ మార్క్ హారర్ ఎంటర్‌టైనర్‌లో నయనతార ఎంట్రీ ఇస్తుండటంతో ఈ సినిమాపై అంచనాలు ఒక్కసారిగా ఆకాశాన్ని తాకాయి. రాఘవ లారెన్స్ అనగానే ట్రేడ్ వర్గాలకు గుర్తొచ్చేది ముని, కాంచన సిరీస్ సినిమాలు. తన అద్భుతమైన స్క్రీన్‌ప్లేతో బాక్సాఫీస్ వద్ద భారీ విజయాలు అందుకున్న లారెన్స్, ఇప్పుడు 'కాంచన 4'ను మునుపటి భాగాల కంటే అత్యంత భారీ బడ్జెట్‌తో, పాన్-ఇండియా స్థాయిలో ప్లాన్ చేస్తున్నారు. ఇందుకోసం కాస్టింగ్ పరంగా కూడా ఎక్కడా తగ్గకుండా భారీ వ్యూహాన్ని సిద్ధం చేశారు. ఈ చిత్రానికి గుండెకాయ లాంటి ఒక ముఖ్యమైన ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్ ఉందట. ఈ పాత్ర కోసం మొదట రష్మిక మందన్నను అనుకున్నప్పటికీ, పాత్రలోని గాంభీర్యం దృష్ట్యా ఫైనల్‌గా నయనతారను ఎంపిక చేసినట్లు సమాచారం.



## పుకార్ల వేటలో 'నాగిని'

**విడాకుల రచ్చపై మౌని రాయ్ ఘాటు వ్యాఖ్యలు**



- నేను 'గే' అనే వదంతి వినడం షాకింగ్
- కష్టకాలంలో కొండంత అండగా నిలిచిన కుటుంబం
- మహిళలు ఆర్థికంగా స్వతంత్రులు కావాలని నటి పిలుపు

**టాకీస్:** బుల్లితెర 'నాగిని'గా కెరీర్ ప్రారంభించి, వెండితెరపై బాలీవుడ్ స్టార్ హీరోయిన్‌గా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న నటి మౌని రాయ్ వ్యక్తిగత జీవితంపై వస్తున్న పుకార్లపై ఆమె అత్యంత ఘాటుగా స్పందించారు. 2022లో వ్యాపారవేత్త సూరజ్ నంబియార్‌ను వివాహం చేసుకున్న మౌని, ఇటీవల కాలంలో తమ వివాహ బంధానికి ముగింపు పలుకుతున్నట్లు ప్రకటించి అందరినీ ఆశ్చర్యపరిచారు. అయితే, ఈ విడాకుల ప్రకటన అనంతరం ఆమె వ్యక్తిగత జీవితాన్ని టార్గెట్ చేస్తూ నెట్టింట రకరకాల అసత్య ప్రచారాలు, వదంతులు షికారు చేయడం మొదలుపెట్టాయి. ఇటీవల ఒక ప్రముఖ యూట్యూబ్ టాక్‌షోలో పాల్గొన్న మౌని రాయ్‌కు తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ప్రశ్నలు ఎదురయ్యాయి. "మీ కెరీర్‌లో లేదా జీవితంలో మీ గురించి మీరు విన్న అతిపెద్ద వదంతి (రూమర్) ఏమిటి?" అని యాంకర్ ప్రశ్నించగా.. మౌని చాలా స్పష్టంగా, అంతే ఆవేదనతో సమాధానమిచ్చారు. "నేను ఒక 'గే' (సమలింగ సంపర్కురాలిని) అనే పుకారు వినడం నన్ను తీవ్ర షాక్‌కు గురిచేసింది" అని పేర్కొన్నారు. ఒకరి వ్యక్తిగత జీవితాన్ని, విడాకుల అంశాన్ని ఆధారంగా చేసుకుని కొందరు ఇష్టమొచ్చినట్లు ఊహాగానాలు ప్రచారం చేయడం అత్యంత బాధాకరమని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.

# సరికొత్త రికార్డుల వేటలో 'సెన్సెక్స్'

- లాభాల బాటలో దేశీయ మార్కెట్లు
- మరోసారి ఆల్‌టైమ్ గరిష్ట స్థాయిలను తాకిన సూచీలు
- ఐటీ, బ్యాంకింగ్ షేర్లకు పెరిగిన డిమాండ్
- విదేశీ పెట్టుబడుల జోరుతో రూపాయి బలపడటంపై హర్షం



**ముంబై:** దేశీయ స్టాక్ మార్కెట్లు సరికొత్త రికార్డుల వేటను కొనసాగిస్తున్నాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన సానుకూల సంకేతాలు, దేశీయంగా పారిశ్రామిక ఉత్పత్తి వృద్ధి రేటు పుంజుకోవడంతో దలాల్ స్ట్రీట్ లాభాల బాట పట్టింది. నేటి ట్రేడింగ్‌లో బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ 'సెన్సెక్స్', నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ 'నిఫ్టీ'లు సరికొత్త లైఫ్-టైమ్ హై మార్కులను నమోదు చేస్తూ ఇన్వెస్టర్లకు కాసుల వర్షం కురిపించాయి.

### ఐటీ, బ్యాంకింగ్ రంగాల జోరు

నేటి మార్కెట్ ర్యాలీకి ప్రధానంగా ఐటీ మరియు బ్యాంకింగ్ రంగాలు గట్టి మద్దతును అందించాయి. అమెరికా సెంట్రల్ బ్యాంక్ (ఫెడరల్ రిజర్వ్) వడ్డీ రేట్ల తగ్గింపుపై సానుకూల సంకేతాలు ఇవ్వడంతో భారతీయ ఐటీ దిగ్గజాలైన టీసీఎస్, ఇన్ఫోసిస్, విప్రో షేర్లు భారీ లాభాలను ఆర్జించాయి. మరోవైపు, ప్రైవేట్ రంగ బ్యాంకింగ్ షేర్లలో కూడా కొనుగోళ్ల జోరు స్పష్టంగా కనిపించింది. రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ వంటి భారీ వెయిటేజీ ఉన్న షేర్లు సరికొత్త గరిష్టాలకు చేరుకోవడంతో మార్కెట్ ఊపు నెక్స్ట్ లెవెల్‌కు వెళ్లింది.

### రూపాయి రికవరీ.. విదేశీ ఇన్వెస్టర్ల రీ-ఎంట్రీ

గడిచిన కొన్ని రోజులుగా ఒడిదుడుకులను ఎదుర్కొన్న భారతీయ రూపాయి, అంతర్జాతీయ మార్కెట్లో డాలర్‌తో పోలిస్తే ఇవాళ బాగా బలపడింది. విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు భారతీయ ఈక్విటీ మార్కెట్లలో మళ్లీ భారీగా పెట్టుబడులు పెట్టడం ప్రారంభించడమే దీనికి ప్రధాన కారణమని విశ్లేషకులు చెబుతున్నారు. గ్లోబల్ మార్కెట్లో ముడి చమురు (క్రూడాయిల్) ధరలు కొంత మేర నియంత్రణలో ఉండటం కూడా దేశీయ ఆర్థిక వ్యవస్థకు కలిసొచ్చిన అంశంగా మారింది.

### పసిడి ప్రేమికులకు ఊరట.. స్వల్పంగా తగ్గిన బంగారం ధర

గత కొన్ని వారాలుగా రికార్డు స్థాయిలతో సామాన్యుడికి చుక్కలు చూపించిన బంగారం ధరలు నేడు స్వల్పంగా దిగివచ్చాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో లాభాల స్వీకరణ జరగడంతో దేశీయంగా పసిడి ధరలు స్వల్పంగా తగ్గాయి.

- 24 క్యారెట్ల (10 గ్రాముల) బంగారం ధరపై రూ. 350 వరకు తగ్గింది.
- వెండి ధర కూడా కిలోకు రూ. 500 మేర క్షీణించింది.

అయితే, పెళ్లిళ్ల సీజన్ డిమాండ్ కారణంగా స్థానిక మార్కెట్లలో కొనుగోళ్లు మాత్రం నిలకడగా సాగుతున్నాయని బులియన్ వ్యాపారులు పేర్కొంటున్నారు.

### మార్కెట్ విశ్లేషణ:

"భారతీయ ఆర్థిక వ్యవస్థ స్థిరంగా వృద్ధి చెందుతుండటం, కార్పొరేట్ కంపెనీల త్రైమాసిక ఫలితాలు అంచనాలకు తగ్గట్టుగా ఉండటంతో మార్కెట్లు జోరు మీదున్నాయి.

అయితే, ఇన్వెస్టర్లు గరిష్ట స్థాయిల వద్ద కొంత అప్రమత్తంగా ఉంటూ, లాభాలను స్వీకరించుకోవడం మంచిది."

- ఆర్థిక నిపుణుల సూచన







# పాక్‌ను చిత్తు చేసిన భారత్..

- మహిళల టీ20 ప్రపంచకప్‌లో పాక్‌పై భారత్ ఘన విజయం
- అద్భుత హాఫ్ సెంచరీతో మెరిసిన స్మృతి మంధాన
- కేవలం 10 పరుగులిచ్చి 5 వికెట్లు పడగొట్టిన దీప్తి శర్మ
- మొదట బ్యాటింగ్ చేసి 170 పరుగులు చేసిన భారత్
- 106 పరుగులకే కుప్పకూలి చిత్తయిన పాకిస్థాన్







ఐసీసీ మహిళల టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీలో భారత జట్టు తమ జైత్రయాత్రను ఘనంగా ప్రారంభించింది. తమ చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో ఆదివారం జరిగిన మ్యాచ్‌లో హర్మన్‌ప్రీత్ కౌర్ సేన 64 పరుగుల భారీ తేడాతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో భారత జట్టు బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది. ఓపెనర్ స్మృతి మంధాన (68) అద్భుత హాఫ్ సెంచరీతో రాణించగా, ఆల్ రౌండర్ దీప్తి శర్మ (5/10) బంతితో మాయ చేసి పాక్ పతనాన్ని శాసించింది.

171 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన పాకిస్థాన్‌కు ఆరంభంలో మంచి భాగస్వామ్యం లభించింది. ఓపెనర్ మునీబా అలీ (41) నిలకడగా ఆడుతూ జట్టును ఆదుకునే ప్రయత్నం చేసింది. తొలి పవర్‌ప్లేలో పాక్ ఒక వికెట్ నష్టానికి 52 పరుగులు చేసి గట్టి పోటీ ఇచ్చేలా కనిపించింది. అయితే, స్పిన్నర్ దీప్తి శర్మ రంగంలోకి దిగాక మ్యాచ్ స్వరూపమే మారిపోయింది. తన స్పిన్ మాయాజాలంతో పాక్ బ్యాటింగ్ ఆర్డర్‌ను కుప్పకూల్చింది. కేవలం 4 ఓవర్లలో 10 పరుగులు మాత్రమే ఇచ్చి ఏకంగా 5 వికెట్లు పడగొట్టింది. ఆమె ధాటికి మునీబా అలీ తప్ప మిగతా బ్యాటర్లంతా ఒకరి తర్వాత ఒకరుగా పెవిలియన్‌కు క్యూ కట్టారు.

దీప్తికి తోడుగా యువ బౌలర్ శ్రీ చరణి 3 వికెట్లు, షఫాలీ వర్మ ఒక వికెట్ పడగొట్టడంతో పాక్ ఇన్నింగ్స్ 17 ఓవర్లలో 106 పరుగులకే ముగిసింది. ఈ విజయంతో భారత్ ప్రపంచకప్‌లో శుభారంభం చేసింది.

బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో మొదట టాస్ గెలిచిన భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ మొదట బ్యాటింగ్ ఎంచుకుంది. తొలి ఓవర్‌లోనే షఫాలీ వర్మ (6) వికెట్ కోల్పోయినప్పటికీ, స్మృతి మంధాన తన క్లాస్ బ్యాటింగ్‌తో ఇన్నింగ్స్‌ను నిలబెట్టింది. కేవలం 44 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్సర్లతో 68 పరుగులు చేసి జట్టుకు గట్టి పునాది వేసింది. ఆమెకు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (36) చక్కటి సహకారం అందించి మూడో వికెట్‌కు 91 పరుగుల కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పింది.

ఆఖరి ఓవర్లలో వికెట్ కీపర్ రిచా ఘోష్ (17 బంతుల్లో 34; 5 ఫోర్లు, 1 సిక్సర్) విధ్వంసకర బ్యాటింగ్‌తో స్కోరు బోర్డును పరుగులు పెట్టించింది. దీంతో భారత జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 170 పరుగుల భారీ స్కోరు చేసింది. పాక్ బౌలర్లలో ఫాతిమా సనా, సాదియా ఇక్బాల్ చెరో రెండు వికెట్లు పడగొట్టారు.

Printed published and own by him Dr. kongarapu Ganapathi, D.No 1/164 Balanki street, paalakonda-532440.
Officeaddress D-NO: 8-33-13, Near Kalabarathi opp com office, pithapuram colony, Maddilapalem visakhapatnam-530003. RNI:APTEL 2013/54721.
Editor in Chief: Danuri Srinivas - 9441500341